www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 14 జులై 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి-మండపేట

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ప్రజలకు సూచించారు. పట్టణంలోని 7వ వార్డులో గురువారం పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణాపై, వార్డులోని సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ టి.రామ్ కుమార్, మందపల్లి సుధాకర్, మందపల్లి సంజీవరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య పాల్గొన్నారు.



7వవార్డులో సమస్యలు తెలుసుకుంటున్న రాణి

ఎడతెరపిలేని వాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ప్రజలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభింపోయింది. దీంతో నిత్యావసర సరుకులు అంతేకాకుండా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నిత్యావసర సరుకులు కొనేందుకు, అమ్మేందుకు అటు వ్యాపారులు ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండపేట-ద్వారపూడి, మండపేట రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన తాపేశ్వరం రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి తమకు కష్టాలు తీర్చాలని వారు ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



మండపేటలో కురుస్తున్న వర్షం



బురదమయంగా ఉన్న తాపేశ్వరం రోడ్డు

ఊపందుకున్న తొలకరి పనులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ఆలస్యంగా రావడంతో తొలకరి పొలం పనులు మందకొడిగా మొదలయ్యాయి. అయితే గురువారం నుంచి వర్షం జోరుగా కురవడంతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. దీంతో తొలకరిపొలం పనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం కురుస్తున్నవర్షాల వల్ల వాతావరణం సేద్యానికి అనుకూలించడమే కాక వ్యవసాయ కూలీలకు రైతులకు ఈ వర్షాలు ఉపశమనం కలిగించాయి. మరో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో తొలకరి పనులు మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. అధిక శాతం రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతుండగా 10 శాతం వరకు రైతన్నలు వెదజల్లే పద్ధతిలో తొలకరి సేద్యం ప్రారంభిస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వ్యవసాయ రంగానికి ముఖ్యంగా తొలకరి పంటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.



నాట్లు వేస్తున్న రైతులు

ప్రభుత్వ లాంఛనాలతో కృష్ణంరాజు అంత్యక్రియలు

ప్రజాశక్తి-రాజోలు

మాజీ ఎంఎల్ఎ అల్లూరి కృష్ణంరాజు అంత్యక్రియలు గురువారం సోంపల్లి కైలాస భూమిలో ప్రభుత్వ అధికార లాంచనాలతో జరిగాయి. అల్లూరి కృష్ణంరాజు పార్థీవదేహాన్ని గురువారం తెల్లవారుజామున ఆయన స్వగ్రామం సఖినేటిపల్లి తీసుకు వచ్చారు. అక్కడ ప్రజల సందర్శనార్థం మధ్యాహ్నం 1 గంటవరకు ఉంచారు. వేలాది మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, కృష్ణంరాజు అభిమానులు మధ్య ఆయన అంతిమయాత్ర సఖినేటిపల్లి నుంచి మలికిపురం, శివకోటి మీదుగా సోంపల్లి కైలాస భూమికి వరకు కొనసాగింది. బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ రావు, జక్కంపూడి విజయలక్ష్మి, అమలాపురం ఆర్డిఒ వసంత రాయుడు, కొత్తపేట డిఎస్పి వెంకట రమణ తదితరులు మాజీ ఎంఎల్ఎ అల్లూరి కృష్ణం రాజు పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం అల్లూరి కృష్ణంరాజు పార్థీవదేహానికి కుమారుడు అల్లూరి శ్రీనివాసరాజు దహన సంస్కారాలు చేశారు. కార్యక్రమంలో చంటి రాజు, కెఎస్ఎన్.రాజు, జంపన బుచ్చి రాజు, భూపతి రాజు సాయిబాబు వర్మ, రుద్రరాజు వెంకట్రామరాజు, చింతపల్లి శ్రీధర్, వాడ్రేవు పాపయ్య పంతులు, దార్ల పెదబాబు, సూరిశెట్టి శ్రీను తదితరులుపాల్గొన్నారు.



అల్లూరి కృష్ణంరాజు పార్థీవదేహానికి అంత్యక్రియలు

పాడే మోసిన మంత్రి, ఎంఎల్ఎ

తమకు రాజకీయ గురువు అల్లూరి కృష్ణంరాజు అంత్యక్రియల్లో భాగంగా మంత్రి వేణుగోపాలకృష్ణ, రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావుల పాల్గొని అల్లూరి కృష్ణంరాజు పాడేను మోస్తూ కన్నీటిపర్యంతమయ్యారు.

మృతుని కుటుంబానికి రూ. 20వేల సాయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

విద్యుత్ ప్రమాదంలో ఈనెల 5న భవన నిర్మాణ కార్మికుడు నల్లం రామకృష్ణ కుటుంబ చనిపోయాడు. మృతుని కుటుంబసభ్యులకు పల్లంకురు భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు అనుబంధం) తరపున రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా పల్లంకురు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గంజా సత్తిబాబు, కార్యదర్శి విప్పర్తి మోహన్‌రావు మాట్లాడుతూ రామకష్ణ కుటుంబం చాలా నిరుపేద కుటుంబ మన్నారు. రామకృష్ణ లేక పోవడంతో చాలా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా కూడా త్వరగా వచ్చేటట్లు కార్మిక శాఖ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ నుంచి కూడా నష్ట పరిహారం వచ్చే విధంగా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘంలో ఏ ఒక కార్మికుడుకు ఆపద వచ్చిన సంఘం అన్నివేళలా ఆపద సమయాల్లో ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో నందీశ్వరరావు, రెడ్డి కృష్ణ, నాగు తదితరులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం

అక్రమ బదిలీలు నిలుపుదలకు యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రభుత్వ సిఫార్సుల పేరుతో అక్రమ బదిలీలను నిలుపు దల చేయాలని, బదిలీలు కాబడిన ఉపాధ్యాయ జీతాలు వెంటనే చెల్లించాలని ముమ్మిడివరం లోని జిల్లా డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ అధ్యక్షులు పి.వెంకటే శ్వరరావు అధ్యక్షతన గురువారం ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో బదిలీలు జరిగినప్పటికీ దొడ్డి దారిన మరికొందరు ఉపాధ్యాయులను బదిలీ చేశారని వారాల గడుస్తున్న వారికి జీతాలు చెల్లించలేదని వెంటనే జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిడిఎఫ్ ఎంఎల్సి ఐ. వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తుందని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతి బస్, గౌరవ అధ్యక్షులు ఎన్టివి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి జివి.రమణ, వై.మురళీమోహన్, పెన్నాడ శ్రీనివాస్, జెవివి జిల్లా అధ్యక్షులు జె.సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో జరిగిన ధర్నాలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

26న అమలాపురానికి సిఎం రాక

ప్రజాశక్తి-అమలాపురం

ఎపి సిఎం జగన్ ఈ నెల 26న అమలాపురం రానున్నారు. ఈ సందర్భంగా సున్నా వడ్డీ నిధులను బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అమలాపురం బాలయోగి స్టేడియంలో బహిరంగ సభ కు ఏర్పాట్లు చేసి హెలిపాడ్ ను కిమ్స్ లేదా ఎస్‌కెబిఆర్ కళాశాల్లో ఏర్పాటు చేయనున్నారు. అధికారికంగా షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది.

12వ వేతన సంఘం ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఉద్యోగులకు 12 వ వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేయడం పట్ల విఆర్ఒల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇతర శాఖల ఉద్యోగులు కన్నా రెవున్యూ శాఖలో విఆర్ఒలకు విధులు ఎక్కువని, సెలవు దినాలు ఉండవని, ప్రకతి వైపరీత్యాల కాలంలో అసలు సమయభావనతో నిమిత్తం ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విఆర్ఒలు జూనియర్ అసిస్టెంట్ వేతనాలు పొందుతున్నారని, ఇతర రాష్ట్రాల్లో డిటీ వేతనాలు పొందుతున్నారని గుర్తు చేశారు. కోర్టు కేసులకు వెళ్లినా, కలెక్టర్ కార్యాల యాలకు సమావేశలకు వెళ్లినా రవాణా భతి, ఇవ్వడం లేదని, స్టేషనరీ, ప్రొటోకాల్ ఖర్చులకు రూ.వేలు ఖర్చులు అవుతున్నాయని అన్నారు. ప్రత్యేక బడ్జెట్ కేటాంచాలని ఈ మేరకు వేతన సవరణ కమిటీకి వినతిపత్రం ఇవ్వాలని 9న విజయవాడ లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో తీర్మానించామని బాపూజీ పేర్కొన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వన్నె చింతలపూడి కరికాల భక్తుల వీధిలో మండల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపిటిసి సభ్యులు పరమట నాగమణి సారథ్యంలో భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ నక్క రాజారత్న నాగవాణి నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్రంశెట్టి వెర్రబ్బాయి తదితరులుపాల్గొన్నారు.

బ్లాక్ చెయిన్ టెక్నాలజీపై అవగాహన

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాల లో " బిట్ కాయిన్ లాంటి క్రిప్టో కరెన్సీలు పనిచేయుటకు ఆధారమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనే అంశంపై అవగాహనా సదస్సును హైదరాబాద్ కు చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నిపుణులు ప్రొఫెసర్ డిబికె.కామేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనిసమాచారమును రికార్డు చేసే కీలకవ్యవస్థగా పనిచేస్తుందన్నారు. ఇది కొన్ని బ్లాక్‌ల సమూహామని, బ్యాంకుల్లో మనం జరిపిన లావాదేవీలన్నీ ఈ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ కారణంగా ప్రపంచంలో ఎవరు ఏ మూలాన ఏ లావాదేవీలు జరిపినా బ్లాక్ చెయిన్ లో ఉన్న అందలి లెడ్జర్లలో రికార్డు కావడం వల్ల ఇది పూర్తి పారదర్శకంగా ఉంటుందన్నారు. దీని వలన నకిలీలు, హ్యాక్ చేయడం వంటివి సాధ్యం కాదని, ఈ బ్లాక్ చెయిన్ ఒక డిజిటల్ లెడ్జర్‌గా పనిచేయుట కారణంగా బ్యాంక్ ల్లో జరిగే మోసాలను అడ్డుకట్ట వేసేందుకు శక్తి వంతమైన సాధనంగా వినియోగములో పనిచేస్తుందని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విశదీకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్‌వి ఎస్.పరమేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ, పాలక వర్గ సభ్యులు సందీప్ మరియు రమేష్ రాజు, విద్యాశాఖాధిపతి డాక్టర్ ఎస్.జయ లక్ష్మి, ఐ క్యూఎసి విభాగాధిపతి డాక్టర్ బి.రత్న రాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

ప్రజాశక్తి-ఆలమూరు

చెముడులంక శివారు గాంధీనగరంలో బుధవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో పేరపు పార్వతమ్మ, మీసాల ఈశ్వరమ్మ, మచ్చా రమణమ్మ కుటుంబాలకు వారు నిరాశ్రులయ్యారు. ఆ కుటుంబాలను గురువారం కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి సంఘటన స్థలానికి చేరు ఒక్కొక్క కుటుంబానికి రూ.15 వేలు, 50 కిలోల బియ్యం, నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని పథకాలను వచ్చేటట్లు కషి చేస్తానని ఆ కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, గ్రామ వైసిపి అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి చంటి, అడబాల వీర్రాజు, రాయుడు వెంకటేష్, బుడ్డిగ వీర వెంకటరావు, దొండపాటి శ్రీను, బొర్రా వీరబాబు, అడబాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన స్థానిక ప్రతినిధులు వేర్వేరుగా విచ్చేసి మచ్చా రమణమ్మ, పేరపు పార్వతమ్మ, మీసాల ఈశ్వరమ్మలకు బియ్యం, నిత్యావసర సరుకులు, చీరలు, దుప్పట్లు, కొంత నగదును గురువారం అందజేశారు. ఇందులో భాగంగా వైసిపి మండల కన్వీనర్, స్థానిక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ తన పార్టీ శ్రేణులతోను, టిడిపి నేత నాగిరెడ్డి వెంకటరత్నం, నాయకులు, జనసేన నాయకులు తమ్మన భాస్కరరావు, కార్యకర్తలు హాజరై బాధితులను అన్నివిధాలా ఆదుకునేందుకుంటామన్నారు.

అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని తహశీల్దార్ ఐపి శెట్టి గురువారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. అలాగే బాధితుల నంచి వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు.



బాధితులకు సాయం అందజేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి



యాత్రలో పాల్గొన్న టిడిపి నాయకులు



దాతలకు స్వామివారిచిత్రపటం అందిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా చర్యలు


ప్రజాశక్తి-ఆత్రేయపురం

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు గురువారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను సభ దష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ లైట్లు పగలు,రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో, పంచాయతీలకు విద్యుత్ బిల్లులు పెనుభారంగా మారాయని, కొన్ని గ్రామాల్లో లైన్మెన్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జెడ్పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా మాట్లాడుతూ రాజవరం నుంచి గోపాలపురం వరకు వశిష్ట ఏటిగట్టు రహదారి అధ్వానంగా తయారవడంతో పాటు పలుచోట్ల బలహీనంగా ఉన్నాయన్నారు. వద్దిపర్రు ఎంపిటిసి సభ్యుడు మాట్లాడుతూ వెలిచేరి నుంచి బొబ్బర్లంక అక్కడ నుంచి ధవలేశ్వరం వరకు బ్యారేజీ రోడ్లు అద్వానంగా తయారై ప్రయాణికులు ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించాలని ఆ శాఖ ఎఇని ఆదేశించారు. సమావేశములో వైస్ పెన్మెత్స బంగార్రాజు, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దాం డివిఎస్.అనిల్ కుమార్, మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ కనుమూరి శ్రీనివాస రాజు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు

మున్సిపల్ హైస్కూల్లో 'కంటి వెలుగు'


ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో కంటివెలుగు కార్యక్రమం డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించిన విద్యార్థులకు గురువారం కళ్ల అద్దాలు అందించారు. కార్యక్రమలో మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర స్థానిక నాయకులు పిండి రాజా, హైస్కూల్ హెచ్ఎం కామేశ్వరరావు, వైద్యులు హేమలత సమీరా, రామకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థినిక కళ్లద్దాలు అందజేస్తున్న దృశ్యం

కార్టూ'నిజం'




బూతులకు లొంగక పోతే..
బూత్‌లు మార్చేస్తున్నాం సార్..!!

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అర్హులకు ధృవపత్రాలు అందజేశారు.

కపిలేశ్వరపురం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎంఎల్సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. గురువారం వాకతిప్పలో గ్రామ సర్పంచ్ కొరిపెల్ల వెంకట నాగ స్రవంతి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్సి తోట, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ ధ్రువపత్రాలు, ఆధార్, రేషన్ కార్డులు, భూముల మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ వంటి 11 రకాల సేవలను సచివాలయంలో నే ఉచితంగా అందిస్తారన్నారు. అనంతరం పలు రకాల మంజూరు పత్రాలను ఎంఎల్సి తోట చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణ, ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, తహశీల్దార్ కె.సూర్యారావు, పలు శాఖల అధికారులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** జగనన్న సురక్ష పథకం ద్వారా పలు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ కాకుండా గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కరిస్తారని తహశీల్దార్ నాగలక్ష్మి పేర్కొన్నారు. నేదునూరు గ్రామంలో సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష పథకం గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. గ్రామ సభలో ప్రజలు పలు సమస్యలను ఆమె దష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి ఆయా ప్రాంతాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి జె.కల్యాణ్ చక్రవర్తి, ఇఒపిఆర్‌డి మోహన్‌కష్ణ, ఎంపిటిసి సభ్యులు యన్.వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



భీమన్నపల్లిలో సమస్యలపై వినతిపత్రం ఇస్తున్న బేడ బుడగ జంగాలు

బేడ బుడగ జంగాలకు ఎస్‌సి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

ఉప్పలగుప్తం బేడ బుడగ జంగాల కులస్తులకు ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పేర్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం భీమనపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,ఎంపిడిఒ, కెఎస్ గౌరీ కుమారికి వినతిపత్రం అందజేశారు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి అభివృద్ధి శూన్యమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎవి.సూర్యనారాయణ రాజు విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను రాజోలు నియోజకవర్గం మామిడికుదురులో గురువారం అంబేద్కర్, రమాబాయి విగ్రహాలకు పూలమాలలు వేసి టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర కొమరాడ, మగటపల్లి, గోగన్నమఠం, గ్రామాల మీదుగా యాత్ర సాగగా అడుగడుగున ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. ఈ యాత్రలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, మాజీ ఎంఎల్సి గిడుగు పద్మరాజు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి దంతులూరి చంటిబాబు, పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు, మాజీ జెడ్పి ఛైర్మన్ రాంబాబు, మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్ నుంచి ట్రిపుల్ ఐటీ కి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం కడలి సాయిరాం గురువారం తెలిపారు. రవిరామ్ గోపాల్ ఆదిత్య తేజ ఒంగోలు క్యాంపస్ నందు, కర్రా స్వర్ణ గీత నూజివీడు క్యాంపస్ నందు సీట్లు సాధించారని సాయిరాం తెలిపారు. ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ అరిగెల రామ తులసి, డిసిఇబి సెక్రెటరీ బీర హనుమంతరావు, ఉపాధ్యాయులు కె.సాయిరాం, వి.సత్యనారాయణ, బి. వెంకటేశ్వరరావు, లక్ష్మీ గాయత్రి వారి అభినందించారు. **రామచంద్రపురం** మండలంలోని హసన్ బాద జెడ్పి హైస్కూల్లో చదివిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారని హెచ్ఎం పిఎస్‌బిఎస్‌కె.సుందరి తెలిపారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన పులిదిండి సుభాష్ సంజయ్ రామ్. వలివేటి భాగ్యశ్రీ లకు త్రిబుల్ ఐటీ లో సీట్లు లభించేయని ఆమె వివరించారు. విద్యార్థులు ఎంపిక పట్ల రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చింతపల్లి వీరభద్రరావు తదితరులు అభినందించారు.

డిఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-రాజోలు

జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమలకుమారి రాజోలు మండలంలోని పాఠశాలలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. నాడు-నేడు పనులను, ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానెల్స్ యొక్క పురోగతిని డిఇఒ అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ శనివారం విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సందర్శన ఉన్నందున ప్రతి పాఠశాల విద్యాకానుక కిట్ల బయోమెట్రిక్ 100 శాతం పూర్తిచేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి యూనిఫామ్, బెల్ట్, షూస్ ధరించి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఉండాలని, విద్యార్థులు వర్క్ బుక్స్, నోటు పుస్తకాలు రాసేటట్లు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సందర్శనపై మండల విద్యాశాఖా ధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎంఒ బొరుసు సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖాధికారులు 1, 2 నల్లి మనోహరం, తాడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి గురువారం కాకినాడకు చెందిన పప్పుల నాగేశ్వరరావు, భానుమతి దంపతులు రూ.1,11,116, పోతుకురుకు చెందిన చిలువూరి సత్యనారాయణరాజు దంపతులు రూ.50వేలు అందజేశారని ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు. ముందుగా దాతలు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రములతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని గురువారం జిల్లా దళిత ఐక్యవేదిక, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల ను కలసి వినతిపత్రం అందించారు. .ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసిన దళిత విద్యార్థి సంఘాల ప్రతినిధులు గొల్లవిల్లి ఎస్‌సి హాస్టల్లో జరిగిన సంఘటన వివరించారు. కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్, కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, మెండు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎంఎల్సి తోట త్రిమూర్తులు అన్నారు. టేకి గ్రామంలో గురువారం వైసిపి గ్రామ అధ్యక్షులు కుక్కల బాలయ్య ఆధ్వర్యంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్సి తోట, వైసిపి నాయకులతో గ్రామంలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలనలో వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వివరాలను లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణ తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

గడ్డి ముందు తాగి చికిత్స పొందుతూ తొమ్మిదో తరగతి విద్యార్థిని మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోమటికుంట గ్రామానికి చెందిన ఇస్పాపూరి శివపార్వతి (15) గోపాలపురంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ క్రమంలో ఆ బాలికను గోపాలపురంలోని బిసి వెల్ఫేర్ హాస్టల్లో చదివించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించగా అందుకు ఆ విద్యార్థిని నిరాకరించింది. ఈ క్రమంలో ఆ బాలిక చదువు ఆపేస్తానంటూ, చదవడం ఇష్టం లేదని తల్లిదండ్రులకు తెలపడంతో వారు మందలించారు. ఈ క్రమంలో బాలిక మనస్తాపానికి గురై ఈ నెల 10వ తేదీన ఉదయం ఇంటి వెనుక ఉన్న గడ్డి మందు తాగినట్లు తెలిపారు. ఆమె చాగల్లు ప్రైవేట్ హాస్పటల్లో వైద్యం పొందుతూ బుధవారం సాయంత్రం మరణించినట్లు తెలిపారు. బాలిక తల్లి శేషారత్నం ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ కె.రామకృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు.

పాము కాటుకు గురై వ్యక్తి మరణం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మండలం గెద్దనపల్లి పంచాయతీ బక్కి వారి పేట గ్రామానికి చెందిన మాదే చిన సత్యనారాయణ (42) పాము కాటుకు గురై చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించాడు. పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు బుధవారం గురయ్యాడు. కుటుంబ సభ్యులు స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

సామర్లకోటలో కుండపోత వర్షం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట పట్టణం, మండల పరిధిలో గురువారం వేకువజామునుండి కుండపోతగా వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ సీజన్లో ఇప్పటివరకూ సామర్లకోటలో ఇదే పెద్ద వర్షం కావడం గమనార్హం. డ్రెయిన్లు వర్షం నీటితో నిండిపోయి పలు రోడ్లపై మురుగు నీరు, వర్షం నీరు కలసి ప్రవహించింది. మధ్నాహ్నం 12 గంటల వరకూ వర్షం కురవడంతో జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. సుమారు 25 నుండి 30 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మరోవైపు విద్యుత్ సరఫరాను అధికారులు నిలుపదల చేశారు. దీంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సామర్లకోట ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్ పూర్తిగా జలమయం అయ్యింది. ప్రయాణికుల రాకపోకలకు, బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇప్పటి వరకూ నీటి ఎద్దడితో తొలకరి వరి నాట్లు, నారుమళ్లు వేసుకునే రైతులకు ఈ వర్షం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామర్లకోట-కాకినాడ కెనాల్ రోడ్డులో వర్షం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఎపిఎంగా సూర్యకుమారి

ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడి వైయస్సార్ క్రాంతి పథం ఎపిఎంగా సూర్యకుమారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆమె కోటనందూరు ఎపిఎంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సూర్య కుమారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

కార్పొరేట్, ప్రయివేటు స్కూల్స్‌లో ఫీజులు దోపిడీ అరికట్టాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో 25శాతం సీట్లు పేదలకు ఉచితంగా ఇవ్వాలని కోరుతూ పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. పిడిఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ వైద్యనాథ శర్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు అంబటి కష్ణ, పిడిఎస్‌యు నాయకులు ఎస్.హేమంత్, యు.అవినాష్, దీవెన కుమార్, సోమ శేఖం పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు శివారు కంచి వారి పాలెం రోడ్డు గోతులమయంగా ఉండటంతో బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ ఇటుక రద్దుతో స్థానికులు ఉపాధి హామీ కూలీలు గురువారం మరమ్మతులు చేసుకున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం నాయకులు వస్తారే తప్ప గెలిచిన తర్వాత ప్రజల అవస్థలు పట్టించుకోకపోవడంతో స్థానికులు సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేసుకున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంచి పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె. గంగవరం మండలంలోని ఎర్ర పోతవరం గ్రామం మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రమణ్యం గురువారం పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి వాసంశెట్టి చంద్రరావు ఇటీవల స్వర్గస్తులయ్యారు. కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, సైకిల్ షాప్ కొండ, వాసంశెట్టి సత్తిబాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైసిపి నాయకులు పిల్లి సూర్యప్రకాష్, మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు.

అరటి రైతులకు పరిహారం

ప్రజాశక్తి ఆత్రేయపురం

మండలంలోని 17 గ్రామాల సచివాలయం పరిధిలో గల 2022 ఖరీఫ్ లో అరటి తోటలకు సంబంధించి 2961 మంది రైతులకు 3657 హెక్టార్లకు రూ.1కోటి 50 లక్షల87వేల185 పంట నష్టం పరిహారం కింద వచ్చిందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. వీటిని ఆ రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇంతకు ముందు ఎన్నడు ఇలాంటి పంట భీమా కాని పంట నష్ట పరిహారం ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అందించలేదని పేర్కొన్నారు.

యానాం వార్తలు



సంఘీభావం తెలుపుతున్న నాయకులు, వ్యాపారులు

3వ రోజుకు కో-ఆపరేటివ్ సిబ్బంది దీక్ష

ప్రజాశక్తి - యానాం

యానాం కో-ఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ అధికారులు, నాయకులు నిర్లక్ష్యం వల్లే తాము రోడ్డు పాలయ్యామన్నారు. రిలే నిరాహార దీక్ష చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నెల జీతం ఆలస్యంగా వస్తేనే ఇబ్బందులు పడే ఈ రోజుల్లో 30 నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ, పిల్లలకు స్కూల్ ఫీజు కట్టలేక వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏం చేయాలో దిక్కు దిక్కు తోచక పోరాటమే సమస్యల పరిష్కారానికి దిక్కు అనే ద్దేశంతో చేపట్టిన ఈ పోరాటం వద్దకు ఎంతోమంది సంఘాలు, నాయకులు వచ్చి సంఘీభావం తెలుపుతున్నారన్నారు. కానీ అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని తమ సమస్యల పరిష్కారానికి కనీసం ఆలోచించకపోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపిన నాయకులు మాట్లాడుతూ సిబ్బందికి 30 నెలల వేతనాలు తక్షణమే పరిష్కరించి పిఎఫ్, ఇఎస్ఐ సకాలంలో చెల్లించి ఏళ్ల తరబడి పనిచేస్తున్న పలువురు హెల్పర్లకు కోపరేటివ్ ద్వారా గుర్తింపు కలిగించి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పుదుచ్చేరి ఎంపీ వి.వైద్యలింగంతో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా యానాం పరిపాలన అధికారితో ఎంపీ వైద్యలింగం మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం సూర్య ప్రకాష్, బిఎస్‌పి నాయకుడు ధూళిపూడి మధు, ఎపి బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు, ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు, వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న, యానాం లైన్స్ క్లబ్ పిల్లారాయ అధ్యక్షుడు పులవర్తి శీను, పబ్లిక్ సర్వీస్ కోపరేటివ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఆదిబాబు, ప్రముఖ వ్యాపారవేత్త సుదా భూషణం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంగాడి పద్మావతి తదితరులు మూడో రోజు దీక్ష శిబిరం వద్ద సంఘీభావం తెలిపారు.

16న పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

ప్రజాశక్తి - యానాం

యానాం పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న స్థానిక బుస్సీ స్ట్రీట్ కెవిఎన్ జిజి హైస్కూల్లో అసోసియేషన్‌కు సంబంధించి పలు విషయాలను చర్చించడానికి జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పడాల వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2022-23లో మరణించిన పింఛన్దారులకు నివాళులర్పించడం, 75 ఏళ్లు నిండిన సభ్యులను సత్కరించడం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభ్యులు తప్పనిసరిగా రావాలని కోరారు.

ట్రిపుల్ ఐటికి పలువురు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఐఐఐటి ఫలితాల్లో పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

కాకినాడ కార్పొరేషన్ స్థానిక శ్రీనగర్‌లోని ఎఎఫ్‌సి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన మైలపల్లి వేద వికాస్ నూజివీడు క్యాంపస్‌కు, చింతపల్లి షాలిని ఒంగోలు క్యాంపస్‌కు అర్హత సాధించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు అభినందించారు. **పెదపూడి** సంపరలో జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపిక య్యారని హెచ్ఎం త్రిమూర్తులు తెలిపారు. సిహెచ్.వెంకటలక్ష్మి నూజివీడు, కె.భువనేశ్వరి నూజివీడు, సిహెచ్.శివరామ స్వామి ఒంగోలు, టిపిఎన్ఎన్ చందన ఒంగోలు, ఎన్.వైష్ణవి శ్రీకాకుళంలోని ట్రిపుల్ ఐటీ కాలేజిలకు ఎంపికైయ్యారన్నారు. వారిని గ్రామ సర్పంచ్ అద్దంకి మాచరమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపిటిసి సభ్యుడు శ్రీరామచంద్రమూర్తి అభినందించారు. **కరప** కరప జెడ్‌పి హైస్కూల్ నుంచి ఒంగోలు ట్రిపుల్ ఐటికి ఇద్దరు విద్యార్థినులు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలా మనోహర్ తెలిపారు. తెలగారెడ్డి షర్మిల సత్య, భైన మానసా సాయి ఒంగోలు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. వీరిని జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు, ఉపాధ్యాయులు అభినందించారు. **సామర్లకోట రూరల్** మండల, పట్టణ పరిధిలలో నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించినట్లు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య తెలిపారు. చంద్రంపాలెం ఉప్పరిగూడెం హైస్కూల్ విద్యార్థిని తలాటం లక్ష్మీ నూజివీడులో, వేట్లపాలెం హైస్కూల్‌కు చెందిన పాలిక క్రాంతి దీపిక, కొంతం ఆదిలక్ష్మి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి, సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి సూరిసెట్టి గణేష్ నూజివీడు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్టు హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ చెప్పారు. విద్యార్థులను ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, జెడ్‌పిటిసి ఎలిశెట్టి అమృతనరేష్, ఎంపిడిఒ డి.శ్రీలలిత, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు, ఎంఇఒ శివరామకృష్ణయ్య పి.పుల్లయ్య, హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ అభినందించారు.

ఆరోగ్య బీమా కల్పించాలని జర్నలిస్టుల వినతి

ప్రజాశక్తి-కాకినాడ



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం నిమిత్తం అవసరమైన నిధులు సమకూరుస్తానని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా హామీ ఇచ్చారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో కృతికా శుక్లాను కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తినప్పుడు జర్నలిస్టులు ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దష్టికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పీతల అచ్యుత రామారావు, కార్యదర్శి శోభన్‌బాబు, కోశాధికారి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలు పురి త్రినాద్, మోర్త బాలకుమార్ తదితరులు తీసుకొచ్చారు. జిల్లాలోని అక్రిడేషన్ జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ నిమిత్తం సిఎస్ఆర్ నిధులను కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. వివిధ కారణాల దష్ట్యా ఈ ఏడాది కార్డు పొందని సీనియర్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్‌కు విన్నవించారు. వీటిపై కలెక్టర్ కృతిక శుక్లా సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపడతానని హమీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో క్లబ్ సభ్యులు స్వామి, విజయ్, తదితర జర్నలిస్టులు ఉన్నారు.

ఘనంగా పాలకుర్తి శ్రీనుబాబు పుట్టిన రోజు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్



శుభాకాంక్షలు తెలుపుతున్న రంగనాగ్

టిడిపి కాకినాడ పార్లమెంటరీ జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి (శ్రీనుబాబు) పుట్టిన రోజు వేడుకలను గురువారం మండలంలోని జి.మేడపాడులో తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబుకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ పూల బొకే అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ చినరాజప్ప శ్రీనుబాబుకు ఫోన్‌లో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనుబాబును అభినందించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనువాసు, పనసపాడు సర్పంచి చీకట్ల వెంకటేష్, చల్లా బుజ్జి, గుమ్మళ్ల రామకృష్ణ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, కొడవలి గ్రామ వాస్తవ్యులు **అనుపోజు సాంబయ్య గారి కుమారుడు అనుపోజు సత్యనారాయణ గారు** మాకిచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయు బహిరంగ ప్రకటన.

నా క్లయింట్ అనుపోజు సత్యనారాయణ గారు తమ ఆస్తికి సంబంధించిన అనగా గొల్లప్రోలు మండలం, చెందుర్తి గ్రామం తాలూకు పట్టా నెం. 168, సర్వే నెం. 241 యందలి య. 0-65ట్లు భూమికి సంబంధించిన రిజిష్టర్డ్ క్రియ దస్తావేజు దస్తావేజు నెం. 653/1965, ఎస్.ఆర్.ఓ., ప్రత్తిపాడు మరియు చెందుర్తి గ్రామం తాలూకు పట్టా నెం. 168, సర్వే నెం. 241లో య. 0-66ట్లు పల్లం భూమికి సంబంధించిన రిజిష్టర్డ్ క్రియ దస్తావేజు దస్తావేజు నెం. 1421/1975, ఎస్.ఆర్.ఓ., ప్రత్తిపాడు దస్తావేజులు గల సంచితో పని నిమిత్తం గొల్లప్రోలు వెళ్లుటకు బయలుదేరి కొడలి యందు ఆటో ఎక్కి గొల్లప్రోలు నందు ఆటో దిగే సమయము నందు సదరు డాక్యుమెంట్స్ గల సంచి చూసుకొనగా సదరు సంచి తాను ప్రయాణించిన ఆటోలో కనిపించలేదు. చుట్టుప్రక్కల వెతికిననూ సదరు డాక్యుమెంట్లు గల సంచి లభించలేదు. పైన ఉదహరించిన డాక్యుమెంట్లు గల సంచి ఎవరికైననూ దొరికిన యెడల క్రింద సూచించిన అడ్రస్‌కి అందజేసిన యెడల తగు పారితోషకము ఇవ్వగలవారము.

జి.డి.ప్రసన్నకుమార్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9395389211

ఇఒ ఇంటి వద్ద బ్రాహ్మణ సమాఖ్య నిరసన

ప్రజాశక్తి-అన్నవరం



నిరసన తెలుపుతున్న సమాఖ్య ప్రతినిధులు

అన్నవరం దేవస్థానంలో పెళ్లిళ్లకు ఉపనయనాలు నిర్వహించే పురోహితులకు వేలం నిర్వహించే విధానం అమలు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యాన ఇఒ ఇంటి వద్ద గురువారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. గురువారం రాష్ట్రం నలుమూలల నుంచి బ్రాహ్మణులు ఈ మేరకు ఇఒ ఆజాద్‌కు ఒక మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాఖ్య కార్యదర్శి నాగబట్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేవస్థానంలో బయట పురోహితులు వచ్చి పెళ్లిళ్లు ఉపన యనాలు చేస్తే రూ.5000 కట్టాలని, బ్రాహ్మణులు కూడా వేలంపాట పెట్టాలని పేపర్లో వచ్చిన ప్రకటనల గురించి ఇఒతో చర్చించేందుకు వచ్చామన్నారు. ఈ వేలం పాట విధానాన్ని రద్దు చేయాలనిఇఒను కోరామన్నారు. అధికారులు మొండికేసి వేలంపాట నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనకార్యక్రమాలుచేస్తామని, దీనిపై కోర్టుకు వెళ్లేందుకు వెనుకాడేది లేదన్నారు.

17న సహకార ఉద్యోగుల 'చలో విజయవాడ '

ప్రజాశక్తి -కరప



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

వ్యవసాయ సహకార సంఘాలను నిర్వీరం చేసే విధానాలపై ఈ నెల 17న చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల సంఘం ఐక్యవేదిక కోరింది. కరప సొసైటీలో గురువారం కాకినాడ జిల్లా యూనియన్ నాయకులు రాయుడు చిట్టయ్య ఆధ్వర్యంలో చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సొసైటీల్లో రైతులు మాత్రమే వాటాదారులుగా ఉండాలని, 50 శాతం ప్రైవేటు వ్యక్తులకు కంపెనీలకు ఇస్తూ 1964 సహకార చట్టాన్ని ప్రభుత్వం చేసిన సవరణ రద్దు చేయాలని, 36, 96 జిఒల ప్రకారం ప్రకారం వేతనాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటీ చట్ట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి, మంగతాయారు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలగాలి

ఉప్పలగుప్తం : తల్లిదండ్రులకు దూరంగా వసతిగృహంలో ఉంటూ విద్యార్థినిలు క్రమశిక్షణతో మెలిగి విద్యలో ఉన్నతులుగా ఎదగాలని సాంఘిక సంక్షేమ శాఖ సాధికారిక జిల్లా అధికారి జ్యోతిలక్ష్మి దేవి సూచించారు. గొల్లవిల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని జ్యోతిలక్ష్మి దేవి గురువారం జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సహాయ సంక్షేమ అధికారి ఎస్. సత్యనారాయణతో కలిసి సందర్శించారు. రికార్డులు తనిఖీ చేసి విద్యార్థినిలతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా జ్యోతిలక్ష్మీదేవి, సంపదరావులు విద్యార్థినిలకు పాఠ్యాంశాలు బోధించి పరీక్షా సామగ్రిని అందజేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని వార్డెన్ బి.తులసికి సూచించారు.

సాంఘిక బహిష్కరణపై సయోధ్య

తాళ్లరేవు : కోరంగి పంచాయతీ పాతకోరంగిలో టేకుమూడి త్రిమూర్తులు కుటుంబాన్ని గ్రామ పెద్దలు సాంఘిక బహిష్కరణ చేసిన ఘటనపై తహశీల్దారు పోతురాజు ఆధ్వర్యాన గురువారం విచారణ చేపట్టారు. గ్రామ పెద్దలు, బాధిత కుటుంబం మధ్య చర్చలు జరిపారు. ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చారు. గ్రామంలో అందరూ ఐక్యంగా ఉండాలని తెలిపారు. దీంతో ఇరు వర్గాలు గ్రామంలో కలిసి నిమ్మరసం పంచుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు పోతురాజు మాట్లాడారు. సాంఘిక బహిష్కరణ వంటి కార్యక్రమాలు చేయడం చట్టరీత్యా నేరమని ఇరు వర్గాలకు తెలిపారు. ఈ చర్చల్లో కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

యుద్ధ విద్యతో ఆత్మరక్షణ

కడియం : విద్యార్థులందరూ చదువుతో పాటు ఆత్మ రక్షణ కోసం యుద్ధ విద్యలో నైపుణ్యం సాధించాలని కడియం మినర్వా స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్‌టి.వెంకటేశ్వరరావు అన్నారు. 50 రోజులుగా కడియానికి చెందిన జపాన్ షాడోకాన్ పాఠశాల మాస్టర్ కె.జానకిరాముడు ఆధ్వర్యంలో మినర్వా పాఠశాలలో 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న 200 మంది విద్యార్థులకు షాడో(యుద్ధవిద్య)లో శిక్షణ ఇచ్చారు. వీరిలో ప్రతిభ కనబర్చిన 60 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్‌ను పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు.

తాళ్లపూడిలో భారీ వర్షం

తాళ్లపూడి : మండలంలో పలుప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో మోకాల్లోతు వర్షపునీరు చేరింది. 36.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని గణాంక అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. వర్షం కారణంగా తాళ్లపూడి మెయిన్ బజార్‌తో పాటు గ్రామాల్లోని పలు విధులలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. తాళ్లపూడి మెయిన్ బజార్ గల ఆర్ అండ్ బి రహదారి, గడియారం సెంటర్ వద్ద వర్షపు నీరు బయటకు వెళ్లే దారి లేక నిలిచిపోయింది. చాకలిపేట, సాలి పేట ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మురుగు బోదెలు ఆక్రమణలకు గురవ్వడంతో ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు వాపోతున్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం

E.A. No. 9 of 2023
E.P. No. 6 of 2015
O.S. No. 586 of 2014

Between:
గోనెళ్ళ సుబ్రహ్మణ్యం -పిటీషనర్/ ఆక్షన్ పర్చేజరు
AND
1. పింజర్ల వీరభద్రరావు ...DHr
2. గంజా వరలక్ష్మి ...JDr
-రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు J.Dr:
గంజా వరలక్ష్మి, W/o. వరప్రసాదు, డో.నెం. 45-33-18, గోరక్షణపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంథంలో 2వ రెస్పాండెంటు - J.Dr అయినమీరు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోకుండా కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం ఈ పేపరు ద్వారా తెలియజేయమని ది. **24-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు మీరు స్వయంగా గాని, లేదా మీ లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 24-07-2023

J.B.S.BAPUJI
Advocate, Rajamahendravaram
Cell: 8309867728

డాక్యుమెంటు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, వాకలగరువు కాపురస్తులు సుంకర నాగేశ్వరరావు, S/o. సత్యనారాయణ గారికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 329/2013 గల సర్వే నెం. 144/7లో 266.2 చ॥గ॥, 144/2ఎ లో 205.7 చ॥గ॥, 144/2బి లో 36.3 చ॥గ॥, 144/7లో 314.6 చ॥గ॥, 144/8లో 60.5 చ॥గ॥ (వెరశి 883.3 చ॥గ॥)లు భూమికి సంబంధించిన డాక్యుమెంట్ వాకలగరువు నుంచి అంబాజీపేట వెళుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సుంకర నాగేశ్వరరావు
S/o. సత్యనారాయణ
డోర్ నెం. 2-59, వాకలగరువు
సెల్: 9563552999

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణ కాపురస్తులు శ్రీమతి SK.కరీమ్మా, W/o. లేటు చాన్ బాషా, వయస్సు 53 సం॥లు, C/ ముస్లీం అను వారు నిడదవోలు నుండి యర్నగూడెం పోవు మెయిన్ రోడ్డులో డో.నెం. 9-5-67/2 గల యింటి నుండి వేరే యింటికి మారుతున్న క్రమములో తన యొక్క యింటి **దస్తావేజు నెం. 12/2006** ను తన యింటి చుట్టుప్రక్కల ఎక్కడో పడిపోగా పోగొట్టుకుని యున్నారు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరుకు కాల్ చేసి ఈక్రింది చిరునామాని తీసుకొని వచ్చిన వారికి సరియైన బహుమతి యివ్వబడును.

చిరునామా: SK.కరీమ్మా
W/o. చాన్ బాషా
BPCL పెట్రోలు బంకు ప్రక్కన,
డో.నెం. 9-3-67/2, యర్నగూడెం రోడ్డు,
నిడదవోలు, సెల్: 9398021603

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి Cum M.A.C.T., అమలాపురం వారి కోర్టులో

M.V.O.P. 31/2023

Between:
సాగి శ్రీదేవి అండ్ అనదర్ -పిటీషనర్లు
AND
కురుపూడి రామకృష్ణ, వగైరాలు -రెస్పాండెంట్లు

To:
1. కురుపూడి రామకృష్ణ, S/o. సత్యనారాయణ, డో.నెం. 34-15-32/ఎ, సత్యసాయి థియేటర్ వీధి, మండపేట. -1వ రెస్పాండెంటు

నోటీసు ప్రకటన

పిటిషనరు U/Rule 455 A.P. M.V. Rules 1989 మరియు సెక్షన్ 166 M.V. Act 1988 ప్రకారం ప్రమాద పరిహారం / Compensation కోరుచూ 1వ రెస్పాండెంటు మరియు HDFC ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పైన కోర్టులో పిటిషను దాఖలు చేసినారు. సదరు పిటిషను 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం 18-7-2023 సం॥ తేదీ వాయిదా అయివున్నది. **ది. 18-7-2023 సం॥ తేదీని 1వ రెస్పాండెంటు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెల్పిన వారి కోర్టులో స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

నల్లా ప్రభాకర్
నల్లా సురేష్‌కుమార్
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాదులు
11-7-23 అమలాపురం, సెల్:9491190659

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం

ఇ.పి. నెం. 11/2023, ఒ.ఎస్. 182/2011

బిట్వీన్:
కుందేటి వరప్రసాద్ -వాది/డి. హెచ్. ఆర్.
మరియు
బంగారు లక్ష్మి & అదర్స్ -ప్రతివాదులు/జెడిఆర్స్

2వ జెడిఆర్ / 2వ ప్రతివాది:
2. బంగారు వంశీ ప్రియ, D/o. లేటు నాగేశ్వరరావు, వయస్సు 25 సం॥రంలు, సాయి కాన్వెంట్ స్కూల్, మెయిన్‌రోడ్డు, కోటనందూరు, కోటనందూరు మండలం, తుని జెసిజె లిమిట్స్.

3వ జెడిఆర్ / 3వ ప్రతివాది:
3. బంగారు శ్రావణ్‌కుమార్, S/o. లేటు నాగేశ్వరరావు, వయస్సు 19 సం॥రంలు, సాయి కాన్వెంట్ స్కూల్, మెయిన్‌రోడ్డు, కోటనందూరు, కోటనందూరు మండలం, తుని జెసిజె లిమిట్స్.

పై నెంబరు పిటీషన్ నందు మీరు 2 & 3వ జెడిఆర్స్ అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 25-07-2023వ తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.వి. 25-07-2023 సం॥రం తేదీని ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా: 25-07-2023

వి.వి.నగేష్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9440318115

యువతకు ఓటుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న యువతను గుర్తించి వారికి ఓటు హక్కు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఓటు లేని యువతను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. కాకినాడ పరిధిలో ఉన్న హిజ్రాలకు ఓటు హక్కు కల్పించాలని, కుటుంబంలో పది మంది కంటే ఎక్కువ ఉన్న కుటుంబాలకు వేరే డోర్ నెంబర్లను ఇవ్వాలని కమిషనర్ తెలిపారు. అధికారులు ఎంక్వయిరీ సమన్వయంతో పని చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కమిషనర్ నాగ నరసింహారావు, డిసిపి హరిదాసు, అడిషనల్ డిసిపి నాగ శాస్త్రులు, ఎస్ఇ సత్య కుమారి, సచివాలయ సిబ్బంది, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 274/2021

Between:
విత్తనాల వెంకటరమణ, S/o. కృష్ణమూర్తి, 37 సం॥లు, హిందూ, వ్యవసాయం, R/o. డో.నెం. 2-74, యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C., -వాది
మరియు
1. కొత్తూరు జె.యస్.భాస్కర్, S/o. సునీల్‌రావు, 45 సం॥లు, మెకానిక్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
2. కొత్తూరు కళ్యాణ్, S/o. కొత్తూరు జె.యస్.భాస్కర్, 17 సం॥లు, స్టూడెంట్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
3. కొత్తూరు మాధురి, S/o. కొత్తూరు జె.యస్.భాస్కర్, 13 సం॥లు, స్టూడెంట్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
(2 మరియు 3 ప్రతివాదులు మైనర్లు అయినందువల్ల వారి తండ్రి/ సంరక్షకుడు అయిన 1వ ప్రతివాది వారికి ప్రతినిధి)
-ప్రతివాదులు

పై నెంబరు దావా నందు ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది. 07-08-2023 వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
రామచంద్రపురం వాది తరపు అడ్వకేటు
ది.11-07-23 సెల్: 9849379828

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 579/2021 in O.S. No. 274/2021

Between:
విత్తనాల వెంకటరమణ, S/o. కృష్ణమూర్తి, 37 సం॥లు, హిందూ, వ్యవసాయం, R/o. డో.నెం. 2-74, యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C., -పిటీషనర్/వాది
మరియు
1. కొత్తూరు జె.యస్.భాస్కర్, S/o. సునీల్‌రావు, 45 సం॥లు, మెకానిక్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
2. కొత్తూరు కళ్యాణ్, S/o. కొత్తూరు జె.యస్.భాస్కర్, 17 సం॥లు, స్టూడెంట్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
3. కొత్తూరు మాధురి, S/o. కొత్తూరు జె.యస్.భాస్కర్, 13 సం॥లు, స్టూడెంట్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
(2 మరియు 3 రెస్పాండెంట్స్ మైనర్లు అయినందువల్ల వారి తండ్రి/ సంరక్షకుడు అయిన 1వ రెస్పాండెంట్ వారికి ప్రతినిధి)
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం **ది. 07-08-2023 వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
రామచంద్రపురం వాది తరపు అడ్వకేటు
ది.11-07-23 సెల్: 9849379828


మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 578/2021 in O.S. No. 274/2021

Between:
విత్తనాల వెంకటరమణ, S/o. కృష్ణమూర్తి, 37 సం॥లు, హిందూ, వ్యవసాయం, R/o. డో.నెం. 2-74, యనమదల గ్రామం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C., -పిటీషనర్/వాది
మరియు
1. కొత్తూరు జె.యస్.భాస్కర్, S/o. సునీల్‌రావు, 45 సం॥లు, మెకానిక్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
2. కొత్తూరు కళ్యాణ్, S/o. కొత్తూరు జె.యస్.భాస్కర్, 17 సం॥లు, స్టూడెంట్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
3. కొత్తూరు మాధురి, S/o. కొత్తూరు జె.యస్.భాస్కర్, 13 సం॥లు, స్టూడెంట్, R/o. విజయ్ విహార్ సెంటర్, ఆంధ్రా బ్యాంకు వీధి, కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా, కొవ్వూరు J.C.J.C.,
(2 మరియు 3 రెస్పాండెంట్స్ మైనర్లు అయినందువల్ల వారి తండ్రి/ సంరక్షకుడు అయిన 1వ రెస్పాండెంట్ వారికి ప్రతినిధి)
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం **ది. 07-08-2023 వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
రామచంద్రపురం వాది తరపు అడ్వకేటు
ది.11-07-23 సెల్: 9849379828



ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ జన్మదినోత్సవ

ప్రత్యేక అనుబంధం

తూర్పుగోదావరి జిల్లా
కాకినాడ జిల్లా
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

14 జులై 2023
Advt.feature

సమగ్రాభివృద్ధి దిశగా ముమ్మిడివరం



ప్రజాశక్తి - తాళ్లరేవు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో ముమ్మిడివరం నియోజకవర్గంలో నాలుగేళ్లలో సుమారు రూ. 2,200 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముమ్మిడివరం ఎంఎల్ఏ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వివరించారు.

6





పార్టీలకతీతంగా పాలన

ఏడిద చక్రపాణిరావు, పార్టీ సమన్వయ కమిటీ ఛైర్మన్



నియోజకవర్గంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ పాలన సాగిస్తున్నారని వైసిపి ముమ్మిడివరం నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్ ఏడిద చక్రపాణిరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపితోనే సుపరిపాలన సాధ్యమన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ నవరత్నాల పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సిఎం అడుగు జాడల్లో నడుస్తూ పొన్నాడ తనదైన శైలిలో ప్రజారంజక పాలనను అందిస్తున్నారన్నారు. రానున్న కాలంలోనూ ప్రజలు ఆయనకే పట్టం కడతారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మరిన్ని ఉన్నత పదవులను పొన్నాడ పొందాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ప్రజలు మెచ్చిన నాయకుడు పొన్నాడ

నల్లా నరసింహమూర్తి, వైసిపి మండల కన్వీనర్, కాట్రేనికోన



ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ సహకారంతో మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వైసిపి మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి అన్నారు. రెండోసారి ఎంఎల్ఎగా విజయం సాధించిన పొన్నాడకు మండలంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. సిఎం వైఎస్.జగన్ అడుగు జాడల్లో నడుస్తూ ఎంఎల్ఎ సతీష్‌కుమార్ మండలంలో అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టనున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

పొన్నాడ సహకారంతో మరింత అభివృద్ధి

పాలెపు లక్ష్మీధర్మారావు, ఎంపిపి, కాట్రేనికోన

ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ సహకారంతో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని కాట్రేనికోన ఎంపిపి పాలెపు లక్ష్మీధర్మారావు అన్నారు. పొన్నాడ పుట్టిన రోజు సందర్భంగా ఎంపిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. నాలుగేళ్ల కాలంలో మండలంలో పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఎ సహకారంతో పూర్తి చేశామని తెలిపారు. సిసి రోడ్లు, రహదారులు, ఆర్‌బికె, సచివాలయ భవనాలు వంటివి నిర్మించామని తెలిపారు. అన్ని ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షమే ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఇంకా ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే వారికీ సంక్షేప పథకాలను అందించేందుకు జగనన్న సురక్ష ద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్నామని తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఎల్ఎ చొరవతో ఇంటింటా కొళాయి కనెక్షన్లు ఇస్తున్నామని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంఎల్ఎ పొన్నాడ చేపట్టారని తెలిపారు.





రాజన్నపాలనను మరిపించేలా...

ఎస్ఆర్‌కె.లక్ష్మీకాంతరాజు, మాజీ సర్పంచ్



పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సుపరిపాలనను మరిపించేలా ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు ఎస్ఆర్‌కె.లక్ష్మీకాంతరాజు పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో పార్టీ చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు. నవరత్నాల పథకాలతో ప్రజలకు సంక్షేమం అందుతుందన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ పనిచేస్తున్నారని చెప్పారు. సిఎస్ఆర్ నిధులను రప్పించి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ఘనత పొన్నాడకే దక్కిందన్నారు. సమస్యల పరిష్కారంలోనూ ఆయన ముందున్నారన్నారు.

అభివృద్ధి పథంలో నియోజకవర్గం

పెయ్యల చిట్టిబాబు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెయ్యల చిట్టి బాబు పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన ఉన్న పొన్నాడ ఆధ్వర్యంలో నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగేందుకు ఎంఎల్ఎ పొన్నాడ కృషి చేస్తున్నారన్నారు. ఇంటింటా పర్యటించి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని సకాలంలో పరిష్కరించి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.



సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడు... పొన్నాడ

కాటం సత్తిరాజు, వైసిపి నాయకులు, జి.మూలపాలెం

ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడు ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అని వైసిపి సీనియర్ నాయకులు కాటం సత్తిరాజు అన్నారు. ఎంఎల్ఎ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో పలు విషయాలను సత్తిరాజు పంచుకున్నారు. పొన్నాడ సహకారం వల్లే నియోజవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. ఆయన పాలనలో కుల, మత, వర్గ, రాజకీయాలకతీతంగా ప్రభుత్వ ఫలాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ పొన్నాడ పనిచేస్తున్నారని అన్నారు



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

పిన్నమరాజు వెంకటపతి రాజు(శ్రీనురాజు) వైసిపి మండల కన్వీనర్, ఐ.పోలవరం



ప్రజాశక్తి - ఐ.పోలవరం

సంక్షేమ పథకాలతోనే గుర్తింపు వస్తుందని, ఈ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ నిమోజకవర్గం అభివృద్ధికి ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ బాటలు వేస్తున్నారని వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకటపతిరాజు(శ్రీనురాజు) అన్నారు. ఎంఎల్ఎ పుట్టిన రోజును జరుపు కుంటున్న సందర్భంగా పిన్నమరాజు ప్రజాశక్తితో మాట్లాడారు. మండలంలో ఏ సమస్య ఉన్నా ఎంఎల్ఎ దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ల ద్వారా స్వచ్ఛమైన పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రతి నెలా పింఛన్లు, రేషన్ సరుకులను ఇంటికే పంపిణీ చేయిస్తున్నారన్నారు. పదవి చేపట్టిన ఏడాదిలోనే కేశనకుర్రులో సిసి రోడ్లు, డ్రెయినేజీలకు రూ.3 కోట్లు, నాడు- నేడు పనులకు రూ.50 లక్షలు, సచివాలయం భవనం నిర్మాణానికి రూ.1.10 కోట్లను కేటాయించారని తెలిపారు. జి.మూలపొలం -పల్లంకుర్రు వారధికి రూ.78 కోట్లు, గోగుల్లంక - గుత్తెనదీవి వారధికి రూ.44.50 కోట్లు మంజూరు చేయించడంలో పొన్నాడ కీలక పాత్ర పోషించారన్నారు. గతంలోనూ ఎంఎల్ఎగా ఉన్న సమయంలో కూడా నియోజకవర్గంలో పొన్నాడ పలు అభివృద్ధి పనులను చేయించారన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేసేలా కృషి చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం అభి నందనీయమన్నారు. ఎంఎల్ఎ పొన్నాడ అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఇప్పటి వరకూ మండలంలో 9,987 మందికి పింఛన్ల రూపేణా రూ.26.52 కోట్లు వెచ్చించామన్నారు. 7,735 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.13 కోట్లు, 2,252 మంది మత్స్యకారులకు మత్స్యకార భరోసాలో భాగంగా రూ.5.67 కోట్లు, 361 మందికి వైఎస్ఆర్ వాహన మిత్రలో భాగంగా రూ.50.82 లక్షలు, 52 మంది చేనేత కార్మికులకు నేతన్న నేస్తంలో భాగంగా రూ.20.40 లక్షలు, 1,517 మందికి కాపునేస్తం పథకంలో రూ.3.28 కోట్లు, 3,554 మందికి వైఎస్ఆర్ చేయూతలో భాగంగా రూ.11.68 కోట్లు, 5,722 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.13.68 కోట్లు జమేశామని తెలిపారు. 1,634 మందికి జగనన్న విద్యాదీవెన కింద రూ.3.31 కోట్లు, 1,493 మంది హాస్టల్ విద్యార్థులకు రూ.2.41 కోట్లు, జగనన్న చేదోడు పథకంలో భాగంగా 100 మంది టైలర్లకు రూ.15 లక్షలు, రజకులు 78 మందికి రూ.13.50లక్షలు, 39 మంది నాయీబ్రాహ్మణులకు రూ.10.70లక్షలు అందించామన్నారు. ఇబిసి నేస్తంలో భాగంగా 562 మందికి రూ.99.80లక్షలు, ఎన్‌పిఐ హౌసింగ్‌లో 2,040 మందికి రూ.37.59 కోట్లు, 35 జంటలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తులో భాగంగా రూ.26.50 లక్షలు, 47 మందిక వైఎస్ఆర్ బీమా కింద రూ.64 లక్షలు, 28 మంది పాస్టర్లకు గౌరవ వేతనంగా రూ.14 లక్షలు, 221 మందికి జగనన్న తోడులో భాగంగా రూ.29.70లక్షలు, మొత్తంగా 37,457 మంది ఈ పథకాల ద్వారా రూ.120.49 కోట్ల మేర లబ్ధిని చేకూర్చామని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలనే వైసిపికి మరో మారు పట్టం కట్టనున్నాయన్నారు. సక్రమంగా అమలు చేసేందుకు, మిగిలిన అర్హులకూ లబ్ధిని చేకూర్చేందుకు తాజాగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా పథకాలకు అవసరమైన 11 సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

తాళ్ల తయారీకి ప్రసిద్ధి .. తాళ్లరేవు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు గ్రామం తాళ్ల తయారీకి ప్రసిద్ధి. ఓడలకు సైతం ఈ తాళ్లరేవులో తయారుచేసే తాళ్లను ఉపయోగించేవారని నానుడి. రంగూన్, బర్మా వంటి ప్రాంతాలకు తాళ్లరేవు తాళ్లు ఎగుమతి అయ్యేవని స్థానికులు చెబుతుంటారు. కోస్తా తీర ప్రాంతంలో మత్స్యకారులు ఎక్కువగా ఉండడం వల్ల వీరు వీరు ఉపయోగించే భారీ సైజు వలలకు సైతం లంగరు వేయడానికి తాళ్లరేవులో తయారు చేసే తాళ్ల ఉపయోగిస్తుంటారు. తాళ్లను పెనవేసి చిన్నపాటి చేతిలో తిప్పే యంత్రంతో పాటు నలుగురు మనుషులుంటే ఎంత లావుపాటి తాడునైనా సునాయాసంగా తయారు చేస్తారు. చిన్న చిన్న తాళ్ల ఏసులను పెనవేసి సన్నని పొడవు తాడుగా తయారు చేసి అలా చేసిన తాళ్లను రెండు నుంచి 10, 20 సన్నపాటి తాళ్లను పెనవేసి యంత్రం ద్వారా మనుషులు పట్టుకుని గట్టిగా ఉండే పొడవైన లావుపాటి తాళ్లుగా తయారు చేస్తారు. తాళ్లరేవు ప్రాంతంలో ఈ తాళ్ల పరిశ్రమ కుటీర పరిశ్రమగా నడుస్తోంది. తెగిపోయిన, పాడైన తాళ్లను విప్పి తిరిగి కొత్త తాడుకంటే బలంగా తయారు చేయడం తాళ్లరేవులో ప్రత్యేకత. తాళ్ల తయారీకి ముడి సరుకు అందించే చిన్న చిన్న దుకాణాలు, రీ సైక్లింగ్ దుకాణాలు, తాళ్లరేవు గ్రామంలోనే అందుబాటులో ఉండడంతో వందలాది కుటుంబాలు ఈ తాళ్ల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రం లేదు.



తాళ్ల తయారీలో నిమగ్నమైన కార్మికుడు

ప్రజా నాయకుడు ఎంఎల్ఎ పొన్నాడ

కాలే రాజబాబు, సర్పంచ్, మురముళ్ల



ప్రజాశక్తి- ఐ.పోలవరం

స్వార్థ రాజకీయాలకు దూరంగా ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ వెంటక సతీష్ కుమార్ నిజమైన ప్రజా నాయకుడని మురముళ్ల సర్పచ్ కాలే రాజబాబు అన్నారు. ఎంఎల్ఎ పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కా రానికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సమస్యలను పరిష్కరించడంలో తనదైన ముద్రవేసుకుని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. హామీలను అమలుకు ఎంతో కృషి చేస్తు న్నారన్నారు. నాయకులు కార్యకర్తలు ఎప్పటి కప్పుడు సమ న్వయం చేసు కుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలి పారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల మని షిగా గుర్తింపు పొందారని పేర్కొ న్నారు. ఎంఎల్ఎ సతీష్ అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గం అభివృద్ధికి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.







అపర భగీరథుడు

సర్ ఆర్థర్ కాటన్

ఉప్పొంగి ప్రవహించే అఖండ గోదావరి కాటన్ శ్రమకు తలవంచింది. ఆయన కట్టిన అడ్డుకట్టలో ఒదిగిపోయింది. దౌడు తీసే గుర్రానికి కళ్లెం వేసి కావాల్సిన విధంగా నీరు ప్రవహింపజేసి జోడు జిల్లాల బీడు భూములను సస్యశ్యామలం చేసిన కాటన్ మహనీయుడు సదాస్మరణీయుడు. గోదావరి జిల్లాల ప్రజలు మూడు పూటలా తిండి తింటున్నారన్నా.. ఏటా మూడు పంటలు పండిస్తున్నారన్నా.. పంటపొలాలు పచ్చగా కళకలాడుతున్నాయన్నా ఆది కాటన్ మహాశయుని కృషికి తార్కాణమే..

ప్రజాశక్తి- ముమ్మిడివరం

1830కి ముందు నిత్యం వరదలు, వర్షాల లేమితో కరువు కాటకాలతో ప్రజలు అల్లాడిపోయేవారు. ఈ నేపథ్యంలో అప్పటి గోదావరి జిల్లాల కలెక్టర్‌గా ఉన్న హేన్రోమేంట్ గోమరా వృథాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను వినియోగంలోకి తెచ్చేందుకు కాటన్ దొరను సంప్రదించాడు. కాటన్‌దొర గోదావరి ప్రవాహ తీరుతెన్నులు పరిశీలించి గోదావరి డెల్టా ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలను అప్పటి ప్రభుత్వానికి నివేదించారు. 1847లో ఆనకట్ట నిర్మాణానికి ఆమోదం తెలిపి నిర్మాణ బాధ్యత కాటన్ దొరకు అప్పగించారు.

అశ్వమే వాహనంగా, అరటిపళ్లు ఆహారంగా, పాపికొండలు మొదలుకుని సాగర సంగమం వరకూ ఎన్నో వ్యయ ప్రయా సల కోర్చి రాళ్లల్లోనూ రప్పల్లోనూ ఆయన తిరిగాడు. ఆనకట్ట నిర్మాణానికి పోలవరం, ధవళేశ్వరం, ప్రాంతాలు అనువైనవిగా గుర్తించారు. ఈ రెండింటిలో ప్రవాహవేగం తక్కువగా ఉన్న డెల్టాలో నాలుగు లంకలుగా విడివిడిగా ఉన్న ధవళేశ్వరం ప్రాంతం ఆనకట్ట నిర్మాణానికి అనువైనదిగా నిర్ణయించారు.

ఆనకట్ట నిర్మాణం ఇలా..

కోస్తా ఆంధ్రలో 1839లో పెనుతుపాను, ఉప్పెన తాకిడికి సుమారు రెండు లక్షల మంది ప్రజలు చనిపోయారు. బ్రిటిష్ ప్రభు త్వం దీనిపై స్పందించింది. కారణాలు తెలుసుకుని నివేదిక సమర్పించాలని కాటన్‌ను ఆదే శించింది. అప్పటికే తీవ్రమైన క్షామంతో అల్లాడుతున్న నదీపరివాహక గ్రామాల ప్రజలు వలసలు వెళ్లిపోవడం ప్రారంభించారు. పరిస్థితిని అర్థం చేసుకున్న కాటన్ ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించాలనిగుర్తించారు. ఆ బాధ్యతను బ్రిటిష్ ప్రభుత్వం కాటన్‌కే అప్పగించింది. గోదావరి తీరాల వెంబడి గుర్రంపై పయనించిన ఆయన నదీ స్వరూపం, నీటిలోతు, ప్రవాహ గమనం, ప్రభావాలు, ఏటిగట్లు, మెట్ట పల్లాలు, ఇతర నైసర్గిక పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేశారు. 1845లో ఒక నివేదిక సమర్పించారు. 1846లో అనకట్ట నిర్మాణానికి ఆమోదముద్ర పడింది. 1844లో ఆనకట్ట నిర్మాణానికి రూ.4 లక్షలు, కాల్వల తవ్వకాలు, ఇతర పనులకు రూ.12.50 లక్షలు, మొత్తం



రూ.16.50 లక్ష లకు ప్రాథమిక అంచనాను రూపొందిం చారు. 1846 డిసెంబర్‌లో లండన్ నుంచి ఆమోదం వచ్చింది. 1847-52లో మధ్య కాలంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. కాటన్ మేధా సంపత్తికి, కార్మికశక్తికి అపురూప నిదర్శనం ఈ కట్టడం. 1847లో ఆనకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తాటిచెట్టు బోదెలు, టేకు, సున్నపు రాయిలతో నిర్మితమైన ఆనకట్ట సాంకేతిక పరిజ్ఞానం నేటికీ అద్భుతమే. పదివేల మంది కూలీలు, 500 మంది వడ్రం గులు, 500 మంది కుమ్మరులు ఆనకట్ట నిర్మా ణంలో పాల్గొన్నారు. 1841 అక్టోబర్ 29న కాటన్‌ను వివాహం చేసుకున్న ఎలిజబెత్ ఆయ నకు ఎంతగానో సహకరిస్తూ కూలీల పిల్ల లకు విద్యాబోధన చేశారు. 1849లో బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నిధులు అందడంతో 1852 నాటికి ఆనకట్ట నిరా ్మణాన్ని పూర్తిచేయగలిగారు. మొదట ఆనకట్టకు మూడు అడుగుల ఎత్తు ఉన్న తలుపులు అమర్చారు. తర్వాత నీటి సరఫరాను పెంచేం దుకు ఉద్దేశించినప్పుడల్లా ఆనకట్టు ఎత్తు పెంచుకుంటూ వచ్చారు. 1862-67 మధ్య ఆనకట్టు ఎత్తును రెండు అడుగులకు పెంచారు. మళ్లీ 1897-99 మధ్య సిమెంట్ కాంక్రీట్‌తో ఆనకట్ట ఎత్తు తొమ్మిది అంగుళాలకు పెంచారు. మొదట్లో ఉభయ గోదావరి జిల్లాల్లోని 5 లక్షల 88 వేల ఎకరాల్లో సాగు జరిగేది. 1889 నాటికి సాగు విస్తీర్ణం 6 లక్షల 18 వేల ఎకరాలకు పెరిగింది.

బ్యారేజీ నిర్మాణం ఇలా...

1852లో కాటన్ నిర్మించిన బ్యారేజి వందేళ్లకు పైగా సేవలందించింది. ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పట్లోనే 6.50 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసింది. రెండు జిల్లాల ఆర్థిక రూపురేఖలను, ప్రజల జీవన స్థితిగతులను మార్చేసింది. పాత ఆనకట్ట సామర్థ్యం తగ్గుతూ వస్తుండడంతో ప్రభుత్వం నూతనంగా బ్యారేజీ నిర్మాణానికి పూనుకుంది. పాత ఆనకట్టకు 39.93 మీటర్ల దూరంలో నదికి ఎగువలో ర్యాలి ఆనకట్ట వద్ద 1970 ఏప్రిల్ 11న నిర్మాణం ప్రారంభించారు. 1977-78 నాటికి పూర్తి చేయాలన్నది సంకల్పం. నిర్మాణ పనులు ఆలస్యమై 1982 నాటికి వినియోగంలోకి వచ్చింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దీనిని ప్రారంభించారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీగా నామకరణం చేసి జాతికి అంకితమిచ్చారు. ఈ నిర్మాణ పనులకు ముందు గోదావరినది కింద మట్టి పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చారు. నదీగర్భంలో 10.7 మీటర్ల అడుగున గులకరాయి కలిసిన ఇసుక కనబడింది. ఆ ఇసుక మీదనే బ్యారేజీ పునాదులు వేయడానికి నిర్ణయించారు. మొత్తం బ్యారేజీ ధవళేశ్వరం, ర్యాలి, ముద్దూరు, విజ్జేశ్వరం ఆర్మ్‌లుగా విభజించారు. బ్యారేజీ నిర్మాణం ద్వారా ప్రస్తుతం సుమారు 11 లక్షల ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందుతోంది.

నగరం దీవిని సస్యశ్యామలం చేసింది...

వైనతేయ, వశిష్ట గోదావరి నదీపాయల మధ్య ఉన్న నగరం దీవి ప్రాంతాన్ని వరదల బారినుంచి కాపాడేందుకు బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఒక ఆక్విడెక్టు అవసరమని కాటన్ ప్రభుత్వానికి నివేదించారు. దీని కట్టడానికి ఎఫ్‌టి ఎగ్ అనే ఇంజినీర్‌ను నియమించారు. ఎన్నో కష్ట నష్టాలు కోర్చి 1853లో అక్విడెక్టు నిర్మాణం పూర్తిచేశారు. కాటన్ జీవితంలో ఇదో మైలురాయి. దీనివల్ల లక్షలాది ఎకరాలు సస్యశ్యామలం కావడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగు పడ్డాయి. గన్నవరం అక్విడెక్టు పక్కన నిర్మించి దానికి డొక్కా సీతమ్మ ఆక్విడెక్టుగా నామకరణం చేశారు. కాటన్ స్మృతి చిహ్నన్ని పదిలంగా కాపాడి పర్యాటకంగా తీర్చిదిద్దడంలో పాలకులు విఫలం చెందారు.

నిధులున్నా.. పనులు సున్నా..

ప్రారంభం కాని వంతెన నిర్మాణాలు

ఇబ్బందుల్లో గోగుల్లంక, జి.మూలపాలెం వాసులు

ప్రజాశక్తి- ఐపోలవరం

దేవుడు వరమిచ్చినా.. పూజారి కనికరించలేదు అన్న చందంగా ఉంది అధికారులు, పాలకుల తీరు. వంతెనల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా నేటికీ పనులు ప్రారంభం కాలేదు. ఫలితంగా గోగుల్లంక, జి.మూలపాలెం ప్రజలకు నేటికీ ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. ఐ.పోలవరం మండలం చుట్టూ గోదావరి నది ఉంది. అటు అమలాపురం వైపు వెళ్లాలన్నా, ఇటు కాకినాడ వైపు వెళ్లాలన్నా మురమళ్ల రాఘవేంద్ర బ్రిడ్జి, యానాం-ఎదురులంక వారధి మీదుగా ఐలాండ్ వాసులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. జిఎంసి బాలయోగి లోక్ సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో యానాం-ఎదురులంక బ్రిడ్జిని నిర్మించారు. దీని వల్ల ఐలాండ్ వాసులకు ప్రయాణ కష్టాలు కొంత వరకూ తీరాయి.



అయితే గోగుల్లంక ప్రజలు మండల కేంద్రమైన ఐ.పోలవరం రావాలన్నా, జి.మూలపాలెం ప్రజలు కాట్రేనికోన మండల కేంద్రానికి వెళ్లాలనాన పడవ ప్రయాణమే శరణ్యం. ఐ.పోలవరం మండలం పరిధిలో జి.మూలపాలెం, గోగుల్లంక పంచాయతీలకు చెందిన రెండు దాటింపు రేవులు ఉన్నాయి.

ఈ గ్రామాల్లో విద్యార్థులు సైతం ప్రతి రోజూ రేవులో పడవపై ప్రయాణించి ఆవలిపక్కన ఉన్న జి.వేమవరం జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ పాఠశాలకు వెళ్లాలంటే రేవు దాటి సుమారు ఏడు కిలోమీటర్లు దూరం విద్యార్థులు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కాట్రేనికోన మండలం బలుసు తిప్ప విద్యార్థులదీ ఇదే పరిస్థితి. వారు జి.మూలపాలెం రేవు దాటి జిల్లా పరిషత్ హై స్కూల్‌కు వెళ్లాల్సి వస్తుంది. సమయానికి పడవ అందుబాటులో లేకుంటే ఆరోజు ఇక ఇంట్లో కూర్చోవలసిందే. వర్షాకాలం, వరదలు సమయంలో వీరి కష్టాలు వర్ణణాతీతం. ప్రాణాలను అరిచేతులు పెట్టుకుని పడవ దాటి ప్రయాణం సాగించాల్సి వస్తుంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆయా గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1992లో గోగుల్లంక-భైరవులంక మధ్య చింతేరు పాయలో పడవ బోల్తా పడి తొమ్మిది మంది మతి చెందారు. 2018లో పశువులంక పడవ ప్రమాదంలో ఏడుగురు విద్యార్థులు చనిపోయారు. అత్యవసర పరిస్థితుల్లో, రాత్రి సమయాల్లో పడవలు దాటడంతో అనేకసార్లు పడవలు ప్రమాదానికి గురైన సంఘటనలు కోకొకల్లలు. పశువుల్లంక ప్రమాదం అనంతరం సిఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న ఈ బ్రిడ్జిని పూర్తి చేసి పశువులంక గ్రామ ప్రజలకు బహుమతిగా అందజేశారు. గోగుల్లంక - గుత్తెనదీవి వారధి నిర్మాణానికి ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత సంవత్సరం మే 13న శంకుస్థాపన చేశారు. రూ.44.40 కోట్లు మంజూరు చేశారు. వంతెన పూర్తయ్యేవరకూ గోగుల్లంక రేవు దాటేందుకు ప్రజల కోసం పంటిని తాత్కాలంగా ఏర్పాటు చేశారు. బ్రిడ్జి పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు నేటికీ పంటుపైపే ప్రయాణాలు సాగిస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పనులను ప్రారంభించాలని కోరుతున్నారు.

పనులు ప్రారంభించాలి



బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా ఏటికీ పనులు ప్రారంభం కాలేదు. గ్రామంలో 500 కుటుంబాల వరకూ ఉన్నాయి. ఏ అవసరం వచ్చినా పడవ ప్రయాణమే దిక్కు. విద్యార్థులు తప్పని సరి పరిస్థితుల్లో రేవును దాటి చదువుకుంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ఎలా ముంచుకొస్తుందోనని తల్లిదండ్రులు ప్రతిక్షణం ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఎంఎల్‌ఎ పొన్నాడ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

- లంకే హరిబాబు, స్థానికుడు

మళ్లీ జగన్ పాలనే రావాలి



వ ం ం ఖ్య వ ం ం త్రి గా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో న్ని కులాలు, వర్గాల పజలకు న్యాయం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. డబ్బు లేని కారణంగా పేదవాడి చదువు ఆగిపోకూడదనే సంకల్పంతో అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన వంటివి అములు చేస్తున్నారు. నాడు-నేడుతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దిన ఘనత జగన్‌కే దక్కుతుంది. ఆయన బాటలోనే ఎంఎల్ఎ పొన్నాడ నడుస్తున్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. నియోజకవర్గంలో సతీష్‌కుమార్ మళ్లీ గెలుపొందడంతోపాటు, రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

- కుడుపూడి శివన్నారాయణ, ఎంఎంసి చైర్మన్, ముమ్మిడివరం

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

నియోజకవర్గంలో ఏ ఒక్క మహిళ తాగునీటి కోసం బిందెలతో ఎదురు చూడకుండా ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ ద్వారా ఇచ్చిన మాటను నిలబెట్టుక నిలబెట్టుకోనున్నారు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్. తాళ్లరేవు, కాట్రేనికోన, ఐ.పోలవరం, ముమ్మిడివరం మండలాల్లో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులు రూ.50 కోట్లు, సిఎం జగన్మోహన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో జలజీవన్ మిషన్ ద్వారా రూ.100 కోట్లు వెరసి రూ.150కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా 85 ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించి నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా త్వరలో ఇంటింటికీ కొళాయిలు వేయబోతున్నారు. వాటిలో 23 వాటర్ ట్యాంకులు తాళ్లరేవు మండలంలో నిర్మించి మండలంలో ప్రజల దాహార్తిని పూర్తిస్థాయిలో తీర్చబోతున్నారు. మారుమూల గ్రామాలైన మత్స్యకార గ్రామాలకు సైతం తాగునీటి పైపులైన్లు వేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు. 30 ఏళ్లుగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నోచుకోని తాళ్లరేవు మండలంలోని తాళ్లరేవు పంచాయతీ శ్రీరంగనాయక పురం, గుత్తుల వారి పాలెం గ్రామాలకు ఒహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు ఎంఎల్ఎ సతీష్‌కుమార్. లంక గ్రామాల్లో ఉన్న మారుమూల గ్రామాలతో బాటు మత్స్యకార గ్రామాల్లోని పల్లం, మాగసాని తిప్ప వంటి ఎటువంటి తాగునీటి సౌకర్యం లేని గ్రామాలకు సైతం రక్షిత నీటిని అందించి అపర భగీరథులుగా కీర్తింపబడుతున్నారు.

నిత్యం ప్రజల మధ్యనే ఉండే నేత సతీష్‌కుమార్

రాఘవరాజు, సర్పంచుల సమాక్య మండల అధ్యక్షులు, ఐ.పోలవరం



ప్రతి వ్యక్తినీ ఆప్యా యంగా పలుకరించే నేత ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అని వైసిపి యువజన విభాగం సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షులు, ఐ.పోలవరం సర్పంచ్ దంతులూరి రాఘవరాజు అన్నారు. పొన్నాడ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ప్రజాశక్తితో పలు విషయాలను రాఘవరాజు పంచుకున్నారు. ఎంఎల్ఎ పొన్నాడ స్ఫూర్తితో రాఘవరాజు ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పలు సామాజిక కార్యక్రమాలను తానూ నిర్వహిస్తు న్నానని తెలిపారు. కొన్నేళ్లుగా వేసవి కాలంలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎంఎల్ఎను కోరారు. ప్రతి పేదవానికీ ఇంటి స్థలం వచ్చేలా ఎంఎల్ఎ చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మనిషిగా సతీష్‌కుమార్ గుర్తింపు పొందారన్నారు.

సమగ్రాభివృద్ధి దిశగా ముమ్మిడివరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సమగ్రాభివృద్ధి దిశగా ముమ్మిడివరం నియోజకవర్గం ప్రయాణిస్తుందని ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ... పేదలకు 20వేల ఇళ్ల పట్టాల పంపిణీతో పాటు 10 వేల గహాలు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో ఇప్పటికే జగనన్న కాలనీలు 50 శాతం పూర్తికావొచ్చాయని తెలిపారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే కొద్ది నెలల్లో మిగిలిన ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని తెలిపారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో రెండోసారి తాను ఎంఎల్ఎగా గెలుపొందిన తర్వాత తొలి ఏడాదిలోనే రూ.690 కోట్లతో అభివృద్ధి ప్రారంభించి నాలుగేళ్లలో సుమారు రూ.2,200 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామని పొన్నాడ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృసి చేస్తున్నాన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలన ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలందరికీ వరదాయనిగా మారిందన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడానికి రూ.150 కోట్లతో ప్రతి గ్రామంలో ఇంటింటికీ కుళాయి వేసే పని త్వరలో పూర్తి కానుంది అని తెలిపారు. మత్స్యకారులకు సుమారు రూ.350 కోట్లు వరకు ఒఎన్‌జిసి, జిఎస్‌పిసి వంటి సంస్థల నుంచి నష్టపరిహారం ఇప్పించామన్నారు. ఎదుర్లంక ఏటిగట్టు నిర్మాణానికి సుమారు రూ.80 కోట్లు కేటాయించామన్నారు. గోగుళ్లంక వారధి నిర్మాణానికి రూ.40 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రూ.100 కోట్ల ఉపాధి నిధులతో సిసి డ్రెయిన్లు, రోడ్లు నిర్మించామని తెలిపారు. జి.మూలపొలం వంతెన రూ.79 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో తీరప్రాంతాల్లో లంక గ్రామాలు, మండల కేంద్రాల్లో సైతం తాగునీరు అందక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికి నియోజకవర్గంలో 50 శాతం గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండేదన్నారు. ఏ ఒక్క ఆడపడుచూ తాగునీటి కోసం బిందెలు పట్టుకుని వీధుల వెంట వెళ్లాల్సిన పని లేకుండా నిధులు కేటాయించి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. తాళ్లరేవు మండలంలో 85,096 మంది లబ్ధిదారులకు పలు పథకాల ద్వారా రూ.230.72కోట్ల లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. మండలంలో 11,209 మందికి పింఛను పథకం ద్వారా రూ.98.61కోట్లు లబ్ధి చేకూర్చామన్నారు. ఐ.పోలవరం మండలంలో 37,457 మంది లబ్ధిదారులకు రూ.120.50 కోట్ల లబ్ధి జరిగిందన్నారు. కాట్రేనికోన మండలంలో ప్రజలకు రూ.182 కోట్లు లబ్ధి చేకూర్చమన్నారు. ముమ్మిడివరం మండలానికి రూ.190 కోట్ల లబ్ధి కలిగిందన్నారు. లంక ప్రాంత గ్రామాలకు చిరకాల వాంఛ అయిన పశువుల్లంక వారధిని నిర్మించి ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించడం తన జీవితంలో మరచిపోలేని ఘటన అని తెలిపారు.


తాళ్లరేవు మండలంలో తాగునీటి ట్యాంకును ప్రారంభిస్తున్న పొన్నాడ

ఎంఎల్ఎ బయోడేటా

పేరు : పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
హోదా : ముమ్మిడివరం ఎంఎల్ఎ
పుట్టిన తేదీ : 14 జులై, 1973
తల్లిదండ్రులు : రామానుజమ్మ, సత్యారావు
భార్య : నీరజ
కుమారులు : రేవంత్, సుమంత్
అక్కలు : వాణి, మాధవి
చెల్లి : లక్ష్మి
స్వగ్రామం : అయినాపురం (ముమ్మిడివరం మండలం)
విద్యార్హత : బి.కాం.
ప్రాథమిక విద్య : రాజమహేంద్రవరం
కళాశాల విద్య : అమలాపురం, ఎస్‌కెబిఆర్ కళాశాల
రాజకీయరంగప్రవేశం : ముమ్మిడివరం ఎంఎల్ఎగా కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారిగాఎన్నిక

అపర భగీరథుడు ఎంఎల్ఎ పొన్నాడ



దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తాళ్ళరేవు మండల ప్రజల దాహార్తిని తీర్చి ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అపర భగీరథునిగా కీర్తింపబడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా రూ.150 కోట్లు తాగునీటికి కేటాయించడమే కాకుండా, తాళ్లరేవు మండలానికి ప్రత్యేకంగా 23 ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించిన ఘనత ఎంఎల్ఎ సతీష్‌కుమార్‌దే. దీంతోపాటు తాళ్లరేవు మండల సమగ్ర అభివృద్ధికి కషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు ఎంఎల్ఎ పొన్నాడు.

- రాయుడు సునీతగంగాధర్, ఎంపిపి, తాళ్లరేవు

మండల అభివృద్ధికి పొన్నాడ అన్ని విధాలా సహకారం

మోర్త రాణి మిరియం జ్యోతి, ఎంపిపి, ఐ పోలవరం



మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఐ.పోలవరం ఎంపిపి మోర్త రాణిమిరియంజ్యోతి పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తనూ పేరుపేరునా ఆప్యాయంగా పలుకరిస్తారన్నారు. ప్రజా సమస్యలు గుర్తించగానే వాటి పరిష్కారానికి సత్వరం ఎంఎల్ఎ కృషి చేస్తారన్నారు. మహిళలు రాజకీయంగా ఎదగాలని అన్నిరంగాల్లో ముందుండాలని ఆకాంక్షించే వ్యక్తి పొన్నాడ అన్నారు. ఎంఎల్ఎ సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

పొన్నాడ సహకారంతో గ్రామాల అభివృద్ధి




ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సహకారంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. పుట్టిన రోజు జరుపుకుంటున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కు శుభాకాంక్షలు. సిఎస్ఆర్ నిధులను రాబట్టి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత ఎంఎల్ఎ పొన్నాడకే దక్కుతుంది. గ్రామంలో సిసి రోడ్లు, డ్రెయినేజీలు వంటి నిర్మాణాలు ఆయన హయాంలోనే జరిగాయి. నాడు నేడు పనులు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఆయన ఎంతగానో కృషి చేశారు. గ్రామాలకు రావాల్సిన ప్రణాళికా సంఘం నిధులను వచ్చేలా చూసి గ్రామాభివృద్ధికి మరింత సహకరించాలని కోరుకుంటున్నాను.

- గంటి వెంటకసుధాకర్,
సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షులు, కాట్రేనికోన


చొల్లగిలో కాలభైరవుని ఆలయం


కాలభైరవుడు


బ్రహ్మేశ్వరుడు

జగన్ ఆశయాలకు అనుగుణంగా అడుగులు

సుంకర నాగబాబు, చైర్మన్, మురముళ్ల పిఎసిఎస్



సిఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అడుగులు వేస్తున్నారని మురుమళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ సుంకర నాగబాబు పేర్కొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తల కృషితో నియోజవర్గంలో నవరత్న పథకాలు వాలంటీర్ల ద్వారా ప్రజలందరికీ అందుతున్నాయన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్నా ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లగానే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా స్వచ్ఛమైన గుర్తింపు పొందుతున్నారని పేర్కొన్నారు .

ఆప్యాయంగా పలకరించే నేత పొన్నాడ



రేవు అప్పారావు, వైసిపి నాయకులు

ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పలకరించే నేత ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అని వైసిపి నాయకులు రేవు అప్పారావు అన్నారు. పొన్నాడ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాశక్తితో పలు విషయాలను అప్పారావు పంచుకున్నారు. అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో పొన్నాడ ఒకరిగా నిలిచిపోతారని ఆయన కొనియాడారు. స్వార్థ రాజకీయాలకు దూరంగా ఉంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటున్న ఎంఎల్ఎ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

పొన్నాడ ప్రజల మనిషి

కలిదిండి సీతారామరాజు ,
వైసిపి సీనియర్ నాయకులు



ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ప్రజల మనిషి అని ఎన్నికల్లో పేర్కొన్న హామీలను నూటికి నూరు శాతం అమలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని కొమరగిరి సొసైటీ మాజీ అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు కలిదిండి సీతారామరాజు అన్నారు. ఎంఎల్ఎ పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రజలు చాలా తెలివైన వారు అని మనం చేసే ప్రతి పని గమనిస్తారన్నారు. ఎన్నికలు వచ్చేసరికి ఓటు ఎవరికి వేయాలో బాగా తెలిసిన వారన్నారు. చేసే పనిని బట్టే గుర్తిస్తారన్నారు. స్థానిక నాయకులకు ప్రమేయం లేకుండా నవరత్న పథకాలు నేరుగా ప్రజల వద్దకు చేరుతున్నాయన్నారు. నాయకు లను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న ఎంఎల్ఎకు పొన్నాడకు అభినందనలు తెలిపారు

పర్యాటకుల మది దోచే దీపగృహ



ప్రజాశక్తి-కాట్రేనికోన

బ్రహ్మసమేథ్యం శివారు కొత్తపాలెంలో కందికుప్ప అటవీశాఖ సెక్షన్‌కు చెందిన అతిథి గృహం ఉంది. దీనికి ఎదురుగా వాట్సన్ సోదరులు నిర్మించిన అత్యంత పురాతనమైన సాక్రమైట్ లైట్‌హౌస్ (దీప గృహ) ఉంది. ఈ దీపగృహ పర్యాటకుల మనసు దోచేలా సుందరగా ఉంటుంది. సముద్ర జలాల్లో ప్రయాణించే ఓడలకు తీరం చూపేందుకు వాట్సన్ సోదరులు 110 ఏళ్ల క్రితం ఈ దీప గృహను నిర్మించారు. అతి పురాతనమైన దీప గృహ శిథిలావస్థకు చేరడంతో ఇటీవల మరొకటి నిర్మించారు. పూర్వం ఈ దీపగృహకు అత్యంత సమీపంలో సాక్రమైట్ పేరుగల ఓడ సముద్రంలో మునిగిపోయింది. క్రమేపీ సముద్రపు అలలకు ఓడ పూర్తిగా సముద్ర గర్భంలో కలిసిపోయింది. ఓడ పైభాగంలో చెక్క ఇప్పటికీ కనబడుతుంది. ఈ దీపగృహ పైభాగానికి వెళ్లేందుకు అనుమతి ఇస్తారు. దీపగృహ పైభాగం నుంచి చూస్తే పెద్ద పెద్ద వస్తువులు చీమల వలె కనిపిస్తాయి. మడ అడవులు, సరుగుడు తోటలు, సముద్రపు అలలను అక్కడి నుంచి వీక్షించవచ్చు. పురాతనమైన కాలభైరవ ఆలయం, సువిశాలమైన సముద్ర తీరం వెంబడి సరుగుడు తోటలు, మడ అడవులు పర్యాటకుల మనసు దోచుకుంటాయి. కందికుప్ప నుంచి నేరుగా ఆటోలు, ఇతర వాహనాలలో సాక్రమైట్ లైట్ హౌస్‌కు చేరుకొనవచ్చు. కాట్రేనికోన నుంచి చిర్ర యానం మీదుగా పురాతనమైన శివాలయం కాలభైరవ ఆలయానికి వెళ్ల వచ్చు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వం చిర్ర యానం సమీపంలో రూ.8 కోట్లు కేయించినా పనులు చేపట్టలేదు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా పేరుప్రఖ్యాతులు వస్తాయి. కందికుప్ప అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 2007లో అప్పటి జిల్లా అటవీ శాఖాధికారి బి.ఆనంద్‌మోహన్ ఎకో టూరిజంను ప్రారంభించారు. సుమారు రూ.8 లక్షలతో రెండు స్పీడ్ బోట్లు సమకూర్చి వాటి సంరక్షణను బలుసుతిప్ప, మగసాని తిప్ప విఎస్ఎస్‌లకు అప్పగించారు. అయితే పర్యవేక్షణ లేక ఇవి శిథిలమయ్యాయి. సుమారు రూ.3 లక్షలతో అటవీ శాఖ అతిథి గృహాన్ని అభివృద్ధి చేసి గొల్లపేట, చాకలిపేట విఎస్-ఎస్‌లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.



పొన్నాడ.. అడుగు జాడ



తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి దీవెనలు తీసుకుంటున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్



ముఖ్యమంత్రి జగన్‌కు పడవను బహూకరిస్తున్న పొన్నాడ తదితరులు





నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌తో ఎంఎల్ఎ పొన్నాడ



రెండోసారి ఎంఎల్ఏగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పొన్నాడ



డిఎస్‌ను సత్కరిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్



మంత్రులు వేణు, తానేటి వనిత తదితరులతో పొన్నాడ



పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ



ఎంఎల్ఎ పొన్నాడకు మహిళల హారతి



మహిళలకు చెక్కును అందిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ తదితరులు



తీరానికి ప్రకృతి రక్షణ... మడ అడవులు

ప్రజాశక్తి-కాట్రేనికోన

అటవీ ప్రాంతం, సముద్ర జలాల్లో అంతరించిపోతున్న వన్య ప్రాణుల సంరక్షణ ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యం. అటవీ ప్రాంతం, సముద్ర జలాల్లో అంతరించిపోతున్న వన్య ప్రాణుల రక్షణపై ఫిషింగ్ క్యాట్ కన్జర్వేషన్ సంస్థ అటవీశాఖ భాగస్వామ్యంతో అవగాహన కల్పిస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు, తుపాన్లు, సునామీల వంటి ప్రకృతి ఉపద్రవాల నుంచి కోస్తా తీరానికి రక్షణ కల్పిస్తున్న మడ అడవుల రక్షణ కోసం ఈ సంస్థ పని చేస్తోంది. రాష్ట్రంలో ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సుమారు 582 చదరపు కిలో మీటర్ల పరిధిలో ఈ మడ అడవులు ఉన్నాయి. వీటిని ఆవాసంగా చేసుకుని జీవిస్తున్న ఫిషింగ్ క్యాట్ (బావురుపిల్లి), నీటి పిల్లులు (ఏటి కుక్క) అంతరించిపోతున్న జీవజాతుల జాబితాలో ఉన్నాయి. కాట్రేనికోన మండలంలోని చిర్రయానం సముద్ర తీరాన్ని సంస్థ క్యాంపు కార్యాలయంగా చేసుకుని కార్యకలాపాలు సాగిస్తోంది. ఫిషింగ్ క్యాట్ కదలికలను గుర్తించేందుకు మడ అడవుల్లో కెమెరాలను ఏర్పాటు చేశారు. కోరింగ అభయారణ్యం పరిధిలో సుమారు 115 ఫిషింగ్ క్యాట్లను అటవీశాఖ గుర్తించింది. మండలంలోని చిర్ర యానాం కేంద్రం పని చేస్తున్న సంస్థ పల్లం, పోర, కొత్తపాలెం, అల్లవరం మండలం సామంతకుర్రు మడ అడవుల్లో ఫిషింగ్ క్యాట్ ఉన్నట్టు గుర్తించింది.

ప్లాస్టిక్ వ్యర్థాలతో హాని

సముద్ర జలాల్లో చమురు, ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితమై మత్స్య సంపద అంతరించిపోతోంది. సముద్ర జలాల్లో చేపల వేటలో ఉంటే మత్స్యకారులు అవసరం లేని ప్లాస్టిక్ వలలను సముద్రంలో వదిలి వేస్తున్నారు. వీటికి చిక్కుకుని జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా తీసుకుని సముద్ర జీవులు చనిపోతున్నాయి. సముద్ర జలాల్లో అంతరించిపోతున్న జీవుల్లో సొర చేపలు, ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఉన్నాయి. మత్స్యకారులు చేపల వేటలో 100 కేజీల వరకూ పెరిగే పెద్ద చేపల పిల్లలను, గుడ్లు ఉన్న పీతలు, పిల్లల కడుపులో ఉన్న సొర చేపలను వేటాడుతున్నారు. దీనిపై నడుం బిగించిన సంస్థ ప్రతినిధులు స్థానిక మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ వలలను సముద్రంలో వదిలేయడంతో కలిగే నష్టాలను సంస్థ వివరిస్తోంది. సేవ్ సీ టర్టిల్ అక్షరాలతో తాబేలు చిత్రాన్ని గీసి సముద్రపు ఒడ్డున సంస్థ ప్రతినిధులు ఉంచిన ఆకృతి అందరినీ ఆలోచింప జేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రపు ఒడ్డున అంతరించి పోతున్న సముద్ర జీవులు, ఫిషింగ్ క్యాట్ చిత్రాలను తయారు చేసి వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తుపానులు, సునామీలు, వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కవచంగా ఉన్న మడ అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మడ అడవులను ఆవాసంగా చేసుకుని జీవిస్తున్న ఫిషింగ్ క్యాట్, ఏటి కుక్కల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కందికుప్ప అటవీ సెక్షన్ పరిధిలో వందలాది ఎకరాల్లో మడ అడవులను నరికి వేసి రొయ్యలు, పీతలు సాగు చేస్తున్నారు. దీంతో ఫిషింగ్ క్యాట్‌కు ఆవాసం కరువవుతోంది. వాటి సంతానోత్పత్తికి అనువుగా లేకపోవడంతో వాటి మనుగడకు రక్షణ లేకుండా పోతోంది. అంతరించిపోతున్న జీవజాతులను రక్షించుకోవాలంటే మడ అడవులు పెంచడం తప్పనిసరి అయ్యింది. దీనిపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



మడఅడవుల్లో కనిపించే నీటిపిల్లులు



ఫిషింగ్ క్యాట్



తూర్పు తీరంలో మడ అడవులు

సముద్ర తాబేళ్ల రక్షణకు కృషి

200 ఏళ్ల పైబడి జీవించే ఆలివ్ రిడ్లే తాబేళ్లు సంతానోత్పత్తికి హిందూ మహా సముద్రం నుంచి వేలాది కిలోమీటర్ల దూరం ప్రయాణించి బంగాళాఖాతం సముద్ర తీరానికి చేరుకుని గుడ్లు పెడతాయి. ఈ సముద్ర తాబేళ్ల గుడ్లను నక్కలు, కాకులు, పీతల నుంచి రక్షించి పిల్లలు పొదిగిన అనంతరం తాబేళ్ల రక్షణ సిబ్బంది సముద్ర జలాల్లో విడుదల చేస్తున్నారు. జిల్లాలో వైల్డ్ లైఫ్ ఫారెస్టు ఆధ్వర్యాన హోప్ ఐలాండ్, కందికుప్ప, సాక్రమెంట్ లైట్ హౌస్, గచ్చకాయల పొర, ఎస్.యానం, వాసాలతిప్ప, అంతర్వేది, ఎల్లయ్యపేట సముద్ర తీర ప్రాంతాల్లో తాబేళ్ల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏటా వేలాది తాబేళ్ల పిల్లలను అటవీశాఖ సముద్రంలో వదులుతోంది. ఈ ఏడాది గచ్చకాయలపొర తాబేళ్ల సంరక్షణ కేంద్రంలో అందమైన నక్షత్ర తాబేళ్ల పిల్లలు బయటకొచ్చాయి. ఇటీవల కూనవరం స్ట్రెయిట్ కట్ సముద్రంలో కలిసే మొగ ప్రాంతంలో మత్స్యకారులకు అందమైన చేప పిల్ల వలలో పడింది. అరుదైన చేప పిల్లను గుర్తించిన ఫిషింగ్ క్యాట్ బృందం సమీపంలోని పర్ర భూమి ఆవలో ఉంచి సంరక్షిస్తున్నారు.

మడ అడవుల సంరక్షణకు కృషి

మడ అడవుల్లో ఉంటున్న బావురు పిల్లులు, ఏటి కుక్కలు, ఇతర వన్య ప్రాణుల సంరక్షణ కోసం ఫిషింగ్ క్యాట్ కన్జర్వేట్ ట్రస్ట్ పని చేస్తోంది. మడ అడవుల గురించి, వన్య ప్రాణుల రక్షణకు విద్యా సంస్థల్లో విద్యార్థులను ఎడ్యుకేట్ చేస్తున్నాం. మడ అడవుల్లో ఆక్వా సాగు చేస్తున్న రైతులకు ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. సముద్ర తీరం వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలతో జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి అంతరించిపోతున్న షార్క్ చేపలు, ఆలివ్ రిడ్లే తాబేళ్లు, బావురు పిల్లుల ప్రతిమలను తయారు చేసి అవగాహన కల్పిస్తున్నాం. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు తీరం వెంబడి మడ చెట్లు పెంపకం చేపడతాం. సముద్రంలో చేపల వేట సమయంలో అవసరంలేని వలలను వదిలి వేయడంతో వలలో చిక్కుకుని విలువైన చేపలు, తాబేళ్లు చనిపోతున్నాయని మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నాం.

- ఎంవి.ప్రసాదరావు, జిల్లా అటవీశాఖ అధికారి



నిత్య కల్యాణం... పచ్చతోరణం

ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న వీరేశ్వరాలయం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గలగలపారే గోదావరి పరవళ్లు పచ్చని తివాచీ పరిచినట్లుగా ఉన్న పంట పొలాలు, కొబ్బరి చెట్ల ఆకుల సవ్వడి ఆహ్లాదకరమైన ప్రకృతి అందాల నడుమ మురమళ్లలో కొలువైన భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో వీరేశ్వర స్వామికి పచ్చ తోరణాల మధ్య నిత్యం కల్యాణం చేస్తారు. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి ప్రతిరోజూ యాత్రికులు తరలొస్తారు. ఈ ఆలయంలో స్వామి వారికి యువతీ యువకులు కల్యాణం జరిపిస్తే వారికి వెంటనే వివాహం జరుగుతుందని పలువురి నమ్మకం. దక్షణ భారతదేశంలో ఎక్కడాలేని విధంగా ఈ ఆలయంలో స్వామి వారికి నిత్య కల్యాణం శాస్త్రోక్తంగా జరపడం విశిష్టత. యాత్రికులు వివిధ రకాల సంకల్పాలతో వారి గోత్ర నామాలతో స్వామి వారికి కల్యాణం జరిపిస్తే కోర్కెలు నెరవేరతాయని చెబుతారు. ఆలయ క్షేత్ర పాలకునిగా లక్ష్మీనరసింహస్వామి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో నవగ్రహాలు, చండీశ్వరస్వామి ఆలయాలున్నాయి. అయితే భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి మాత్రం పచ్చని తోరణంతో నిత్యం కల్యాణం జరగడం అనాథిగా వస్తున్న ఆచారం. భాజాభజంత్రీలు, మేళతాళాలతో ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం జరిపి నిత్య కల్యాణం ప్రారంభిస్తారు. ఒక పక్క అర్చకులు యక్షగానం ఆలపిస్తుంటే మరో పక్క ఆలయ పురోహితులు స్వామి వారి వివాహ వేడుక జరుపుతారు. మూడు గంటల పాటు జరిగే ఈ వివాహ మహోత్సవాన్ని యాత్రికులు ఆసక్తిగా తిలకిస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం జరిగే వివాహ ప్రక్రియలన్నీ ఈ కల్యాణంలో కనిపిస్తాయి. విఘ్నేశ్వరపూజ, పుణహ వచనం, స్వామి వారికి అమ్మవారికి రక్షాబంధనం, యజ్ఞోపవీత ధారణ అనంతరం స్వామి వారికి అమ్మవారి మూడు తరాల వంశాలను తెలియ చెప్పే ప్రవర, మధుపర్కధారణ, కన్యాదానం, సుమూహూర్తం, మంగళ సూత్రధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలు జరుపు తారు. అనంతరం స్వామి అమ్మవార్లను అద్దాల మండపంతో పవళింపు సేవతో కల్యాణ మహోత్సవం ముగుస్తుంది. కల్యాణం జరిపించే భక్తులకు వారి గోత్ర నామాలతో స్వామి వారికి ఉదయం పూట అభిషేకం చేస్తారు.



మూడు విధాలుగా సేవలు

నిత్యం జరిగే కల్యాణంలో స్వామి వారికి మూడు విధాలుగా సేవలు జరుపుతారు. నంది వాహన సేవ, బహారీ(పల్లకి), మక్తా కల్యాణం జరుపుతారు. నిత్యం ఆలయంలో 72 మంది యాత్రికులు తమ గోత్ర నామాలతో కల్యాణాలు నిర్వహించేందుకు అవకాశం ఉంది. కల్యాణం టిక్కెట్టు రూ.800 ఉంటుంది. దూర ప్రాంతం నుంచి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ఆలయంలో నిత్యాన్నదానం, వసతి గదులు అందుబాటులో ఉన్నాయి.

యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు



వీరేశ్వరస్వామి దేవ స్థానానికి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రల నుండి యాత్రికులు ఎక్కువగా వస్తుంటారు. వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఆలయంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశాం. ఆలయంలో ఆధ్యాత్మిక ఆలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న భక్తులకు ప్రవేశం నిషేధితమన్నారు.

- పెనుమత్స కామరాజు, చైర్మన్, వీరేశ్వరస్వామి దేవస్థానం, మురముళ్ల



అన్నపూర్ణ అన్నంపల్లి అక్విడెక్ట్

ప్రజాశక్తి - ఐ.పోలవరం

ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ.పోలవరం మండలాన్ని అన్నంపల్లి అక్విడెక్ట్ అన్నపూర్ణగా తీర్చిదిద్దింది. గతంలో వెనుకబడి కేవలం వర్షాధార పంటలు మాత్రమే పండేవి. ఈ పరిస్థితుల్లో రైతులు పంటలు పండక, పనులు లేక వ్యవసాయ కూలీలు పస్తులు ఉండే పరిస్థితి ఉండేది. బ్రిటిష్ హయాంలో ప్రత్యేక వన్ టెర్మ్ నిధులతో ఐలాండ్‌కు నిరందించే ఉద్దేశంతో ఈ అక్విడెక్ట్‌ను నిర్మించారు. చుట్టూ 40 కిలోమీటర్లు ఏటిగట్టు రక్షణగా ఉన్న గౌతమీ, వృద్ధగౌతమీ పాయల నడుమ జి.మూల పొలం, జి.వేమవరం, గుత్తెనదీవి, ఎదుర్లంక, పాత ఇంజరం, కొమరగిరి, టి.కొత్తపల్లి, ఐ.పోలవరం, పశువుల్లంక, మురమళ్ల, కేశనకుర్రుపాలెం, తిల్లకుప్పలో ఈ దీవి ఉంది. 1926లో నిర్మాణ పనులు ప్రారంభించగా కాటన్ దొర ఈ అక్విడెక్ట్‌ను 1929లో పూర్తి చేశారు. రైతులు ఎకరా నీటి తీరువాకు 6.25 పైసలు చెల్లించడానికి అంగీకరించడంతో ఇది సాధ్యమైంది. అక్విడెక్ట్‌కు పూర్వం వర్షాధార పంటలైన జొన్న, మిర్చి లాంటి పంటలు పండేవి. ఎకరం భూమి ఖరీదు రూ.100 మాత్రమే ఉండేది. ఇప్పుడది రూ.లక్షలకు చేరుకుంది. పూర్వం పశుగ్రాసం కోసం అనేక అవస్థలు పడేవారు. ఆహార ధాన్యాలు, ఇతర గ్రామాల నుంచి కావిళ్లతో మోసుకు తెచ్చేవారు. 1929 అక్విడెక్ట్ నిర్మాణం తరువాత ఊటనీరు కారణంగా మం డలంలో కొబ్బరి తోటలన్నీ పాడైపోవడంతో వరి చేలుగా మార్చేశారు. రైతుల భాగస్వామ్యంతో నిర్మించిన ఈ అక్విడెక్ట్ ద్వారా 18360 హెక్టార్ల పంట పొలాలకు సాగునీరు అందుతోంది. 305 మీటర్ల పొడవు, 20 అడుగుల తొట్టె వెడల్పు, తొట్టె అడుగు భాగాన 26 బాగాలు వీటి మధ్య 30 అడుగుల వెడల్పు ఉంది. ఈ అక్విడెక్ట్ ద్వారా 417 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతోంది. 1972లో ఈ అక్విడెక్ట్‌పై పిడుగు పడగా గోడలు బీటలు తీశాయి. కొత్త అక్విడెక్ట్ నిర్మాణ పనులు టిడిపి ప్రభు త్వంలో చేపట్టి జూన్ 2016 అప్పటి ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు చేతులమీదుగా ప్రారంభించారు.



నిబద్ధత గల నాయకుడు 'పొన్నాడ'

నేల కిషోర్, జడ్‌పిటిసి సభ్యులు, కాట్రేనికోన



నిబద్ధత గల నాయకుడు ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అని జడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ అన్నారు. పొన్నాడ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. పొన్నాడ గురించి పలు విషయాలను వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం తాపత్రయపడే వ్యక్తి పొన్నాడ అన్నారు. సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. నియోకవర్గంలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యకు ఆయన పరిష్కారం చూపారన్నారు. పలుచోట్ల తాగునీటి ట్యాంకులను నిర్మించడంతో పాటూ జల్‌జీవన్ నిధుల సాయంతో ఇంటింటా కొళాయిలను సైతం వేయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. మత్స్యకార సమస్యల పరిష్కారంలో, వారికి నష్టపరిహారాన్ని సాధించడంలో పొన్నాడ కృషి మరువలేనిదన్నారు.

ఎంఎల్ఎ సహకారంతోనే పిహెచ్‌సి అభివృద్ధి

ముదునూరి సతీష్‌రాజు, జడ్‌పిటిసి, ఐ.పోలవరం



ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సహకారం వల్లే టి.కొత్తపల్లి పిహెచ్‌సి అభివృద్ధి చెందిందని జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్‌రాజు అన్నారు. ఎంఎల్ఎ పొన్నాడ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రోగులకు నిత్యం వైద్యులు అందు బాటులో ఉండేలా అత్యాధునిక హంగులతో 30 పడకల ఆసుపత్రి అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి జగన్ విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో సమస్యలు తలెత్తకుండా నేరుగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించేందుకే ముఖ్యమంత్రి సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థలను ప్రవేశపెట్టారన్నారు. వీటి వల్ల ప్రభుత్వ ఫలాలు నేరుగా ప్రజలకు అందడమే కాకుండా గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించా యన్నారు. వారందరినీ సమన్వయం చేసుకుంటూ ఎంఎల్ఎ పొన్నాడ నియోజకవర్గాన్ని పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

ప్రజల మనిషి ఎంఎల్ఎ పొన్నాడ

ఇసుకపట్ల శ్రీనుబాబు, మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు



ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ ప్రజల మనిషి అని, ఎన్నికల్లో పేర్కొన్న వాగ్దానాలు నూటికి నూరు శాతం అమలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు ఇసుకపట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. స్వార్థ రాజకీయాలకు ఎంఎల్ఎ దూరంగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటారన్నారు. తీర ప్రాంత గ్రామాల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నారన్నారు.

ప్రజానాయకుడు ఎంఎల్ఎ పొన్నాడ

ఏడిద సుబ్బు, సొసైటీ అధ్యక్షుడు



ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ప్రజా నాయకుడని సొసైటీ అధ్యక్షులు, గ్రామీణ రహదారుల అనుసంధాన కమిటీ సభ్యుడు ఏడిద సుబ్బు పేర్కొన్నారు. వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఎంఎల్ఎ పొన్నాడ అడుగులు వేస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కృషితో నియోజకవర్గంలో వైసిపికి ప్రజలు అత్యధిక మెజార్టీ అందించారన్నారు. అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో పొన్నాడ ఒకరిగా నిలిచిపోతారని కొనియాడారు. రానున్న కాలంలో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.


జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ వెంకటేశ్వర మెరైన్ సొసైటీ
గోగుల్లంక, ఐ.పోలవరం మండలం
మా ప్రియతమ నాయకులు, నిగర్వి,
నిత్య స్నేహశీలి ముమ్మిడివరం నియోజకవర్గ
శాసన సభ్యులు మరియు డా॥బి.ఆర్.అంబేద్కర్
కోనసీమ జిల్లా వైఎస్సాసిపి అధ్యక్షులు
గౌ॥ శ్రీ॥ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గారి
జన్మదినోత్సవరం సందర్భంగా
వారికి ఇవే మా
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు..,
శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గారు
శాసన సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గం
లంకే హరిబాబు
ప్రెసిడెంట్
చింతా ఏడుకొండలు
సెక్రెటరీ
బొమ్మిడి సత్యనారాయణ
సభ్యులు
రేఖాడి దుర్గారావు
సభ్యులు
లంకే ప్రసాద్
సభ్యులు
అగ్నికుల క్షత్రియ సంఘం - గోగుల్లంక, ఐ.పోలవరం మండలం


జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, నిగర్వి, నిత్య స్నేహశీలి ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు గౌ॥ శ్రీ॥ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గారి
జన్మదినోత్సవరం సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..,
శ్రీమతి & శ్రీ పాలేపు లక్ష్మీ ధర్మారావు
మండల పరిషత్ అధ్యక్షురాలు,
కాట్రేనికోన మండలం
మల్లాడి వీరబాబ్జి
సర్పంచ్
పల్లం గ్రామ పంచాయితీ
కోలాటి సత్యం
వైఎస్సార్‌సిపి నాయకులు
పల్లం, కాట్రేనికోన మండలం
పల్లం గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు


జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, నిగర్వి, నిత్య స్నేహశీలి
ముమ్మిడివరం నియోజకవర్గ
శాసన సభ్యులు
గౌ॥ శ్రీ॥ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గారి
జన్మదినోత్సవరం సందర్భంగా
వారికి ఇవే మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు..,
మల్లాడి ఆదినారాయణ ఏడుకొండలు
సర్పంచ్, బ్రహ్మసమేద్యం, కాట్రేనికోన మండలం
బలుసుతిప్ప గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు